

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 19 జనవరి 2026 | 13 పేజీలు


# అంచనాలు తారుమారు..!

### - మారిన రిజర్వేషన్లు - పక్క వార్డులకు పరుగులు

### - రిజర్వేషన్ల ప్రకటనతో అయోమయంలో ఆశావహులు..




సూర్య మెట్‌పల్లి:-

జగిత్యాల జిల్లాలో పురపాలక సంఘాలకు సంబందించిన ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరింది. ఇకా నామినేషన్ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. అనుకున్నట్లుగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు వెలువడ్డాయి. అందులో భాగంగా మెట్‌పల్లి మున్సిపల్ రిజర్వేషన్‌లపై శనివారం స్పష్టత వచ్చింది. మెట్‌పల్లి మున్సిపాలిటీ లో 26 వార్డులు ఉన్నాయి. అలాగే ఈ సారి మున్సిపల్ చైర్మన్ జనరల్ ఖరారైంది. 26 వార్డులకు సైతం రిజర్వేషన్లు ప్రకటించారు.

2లో




# రాయికల్ మున్సిపల్ పీఠంపై రసవత్తర పోటీ

సూర్య రాయికల్

జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పడిన మున్సిపల్‌లో రాయికల్ మున్సిపల్ పెద్దది. దాదాపు 13 వేల పైచిలకు పైగా జనాభా కలిగి, 12 వార్డులతో మిలితమై ఏర్పడిన మున్సిపల్. కాగా రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం ప్రభుత్వం రిజర్వేషన్‌లు ప్రకటించగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ పీఠం "జనరలుగా వచ్చింది. దీంతో రాయికల్ పట్టణంలో ఎన్నికల సందడి మొదలయింది. అంతేగాకుండా వార్డుల రిజర్వేషన్ లు సైతం ఒకే రోజు రావడం తో అటు తాజా మాజీ కౌన్సిలర్‌లతో పాటు,ఇటు కొత్త ఆశవాహులు సైతం వార్డుల్లో ప్రచారం ప్రారంభం చేసారు.ఈ సారి చైర్మన్ పీఠం జనరల్ కు కేటాయించడం తో పోటీ రసవత్తరం గా మారనుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

2లో

- జనరల్ సీటు పై "బిసి" నాయకుల గురి
- కారు పరుగెడుతుందా..
"చే"జిక్కుతుందా..
కమలం వికసిస్తుందా.
- అధికార పార్టీలో నేతల పోరు..
ప్రతిపక్ష పార్టీలో నాయకుల లేమి.
- పీఠం హస్త గతం కానుందా..?
- చైర్మన్ పీఠం పై నూతన బిసి నాయకుడు కన్ను..?

# చెట్టు నరుకుడే..... సింగరేణి సోలార్ పెట్టుడే.... ఆపేదేవరు...!

### -185 ఎకరాలలో...రూ.204 కోట్లతో...

### 37 మెగావాట్ల సోలార్

### - వందలాది చెట్లు నరికివేత

### - గుజరాత్ కంపెనీకే టెండర్లు

సూర్య, సెంటినరీ కాలనీ

8లో





గుండెపోటుతో సీనియర్ పాత్రికేయులు

# బాలే మృతి..

### - ఆనంద సమయంలో అనంత లోకాలకు..

### - ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సంతాపం

సూర్య - పెద్దపల్లి రూరల్

8లో




# అంచనాలు తారుమారు...!

**సూర్య మెట్‌పల్లి:-**

శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిన ఖరారు చేశారు. కాగా ఒక్కసారిగా మెట్‌పల్లి లో రిజర్వేషన్ ప్రటకనతో ఇన్ని రోజులుగా ఆ అవార్డులో పోటీ చేస్తామని ప్రచారాలు చేసుకున్న ఆశవాహుల ఆశలు ఒక్కసారిగా ఆవిరి అయిపోయాయి..

**- అంచనాలు తలకిందులు...**

మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రిజర్వేషన్ల కేటాయింపుతో అంతా తలకిందులుగా మారినట్లయింది. గత 5 సంవత్సరాలు గా ఆశలు పెట్టుకున్న నాయకులకు కలిసిరానట్లయింది. తమకే రిజర్వేషన్ వస్తుందనుకొని ధీమాగా ఉన్న రాజకీయ నాయకుల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది రిజర్వేషన్లు ఒకసారిగా తలకిందులు కావడంతో ఆయా వార్డుల్లో పోటీ చేద్దామని భావించిన నాయకుల్లో అయోమయం నెలకొంది.అయితే కొంత మందికి కలిసివచ్చినా మిగతా వారికి మాత్రం రిజర్వేషన్ లు కలిసిరాలేదని తమ రాజకీయ భవితవ్యం ఎలా అనేది సందిగ్ధంలో పడ్డారు.

**- పక్క వార్డులకు పరుగులు...**

మొన్నటి వరకు ఉన్న రిజర్వేషన్లు కొంత అటు




ఇటుగా వస్తే సతుల స్థానంలో పతులు, పతుల స్థానంలో వారి సతీమణులను పోటీలో దింపొచ్చనే భావనలో ఉన్నప్పటికీ అటువంటి వార్డులోనూ పూర్తి భిన్నంగా రిజర్వేషన్లు వచ్చాయి. దీంతో తమ వార్డు కాకుండా పక్క వార్డులో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి పరుగులు పెట్టే పరిస్థితుల్లో ఉన్నారు.ఈ సారి ఎలాగైనా గెలవాలని అన్ని విధాలుగా రంగం సిద్ధం చేసుకున్నా ఇప్పుడు రిజర్వేషన్ అనుకూలంగా లేకపోవడంతో వక్క వార్డుల్లో పట్టు కోసం ప్రయత్నం చేస్తున్నారు.

**- రిజర్వేషన్ల ప్రకటనతో అయోమయంలో అభ్యర్థులు..**

మున్సిపాలిటీకి రిజర్వేషన్ల ప్రకటన అనంతరం పోటీదారుల్లో అయోమయం నెలకొంది.తమకు అనుకూలంగా రిజర్వేషన్ రాకపోవడం పట్ల ప్రత్యామ్నాయ చర్యలపై ఆరా తీస్తున్నారు. మొన్నటి వరకూ కౌన్సిలర్లుగా పని చేసి ఇప్పుడు రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో చాలా మంది గతంలో పని చేసిన కౌన్సిలర్లకు అయోమయ పరిస్థితి నెలకొంది. అయితే వారి వ్యక్తిగత బలాలు, పార్టీల ఎంపికతో ఇతర వార్డులో గెలుస్తామా లేదా అనే కోణంలో ఆలోచనలో పడ్డారు. ఒక వేళ తమ వార్డులో మీకు పని చేస్తే ..మీ వార్డు లో మాకు సహకరించేలా చూడాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయినప్పటికీ ఆయా వార్డుల్లో కొందరు ఈ సారి కొత్త వారు సైతం ఉత్సాహం చూపడం తమకు కలిసి వచ్చిందని అంటుంటే గతంలో కౌన్సిలర్లకు కాస్త ఈ రిజర్వేషన్ల అంశం వారి అంచనాలను తారు మారు చేసినట్లు కన్పిస్తుంది. ఏది ఏమైనప్పటికీ మెట్‌పల్లి మున్సిపాలిటీ రిజర్వేషన్ల ప్రకటనతో ఆశావాహుల్లో మరింత ఉత్కంఠంగా మారింది. మారిన రాజకీయ రిజర్వేషన్ల వల్ల ఆయా పార్టీలు ఎటువంటి వ్యూహం తో ముందుకెళ్తాయో వేచి చూడాల్సిందే.

# రాయికల్ మున్సిపల్ పీఠంపై రసవత్తర పోటీ

**సూర్య, రాయికల్**

**- "చైర్మను జనరల్ సీటు పై "బిసి"నాయకుల గురి..**

రాయికల్ మున్సిపల్ పీఠం గతం లో బిసి జనరల్ కాగా, ప్రస్తుతం "జనరలుగా రావడం తో ఈ సారి ఎన్నికలు రసవత్తరం గా మారనున్నాయి. కానీ రాయికల్ పట్టణంలో సామాజిక కుల గణన ప్రకారం పద్మశాలి వర్గం అత్యధికంగా ఉండడం తో ఈ సారి కూడా చైర్మన్ పీఠం ను పద్మశాలి వర్గం కు చెందిన నాయకులు కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతూ నేతలను ప్రసన్నం చేసుకుంటున్నారు. అలాగే వార్డుల్లో సైతం తమ ప్యానల్ గెలిపించేందుకు తమ సామాజిక వర్గ నాయకులతో ఇప్పటినుండే దావత్ లు,నాయకులను కలవడం వంటివి చేస్తున్నారు.

**- మూడు పార్టీల నేతలు "చైర్మన్ గిరి" పై కసరత్తు.**

అధికార పార్టీ కాంగ్రెస్ "చైర్మను పీఠం ను దక్కించుకోవాలని గట్టి కసరత్తు మొదలెట్టింది.ఓ పక్క మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికార పార్టీ అభ్యర్థి చైర్మన్ గెలువాలని,అధికార పార్టీ ధ్వారానే అభివృద్ధి




సాధ్యం అని నాయకులను, కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు.అలాగే గతం లో చైర్మన్ పీఠం దక్కించుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ,ఈ సారి కూడా ప్రభుత్వ వైపల్యాలను ఎండ గడుతూ మరోసారి అధికారం దక్కించుకోవాలని తాజా మాజీ జడ్పి చైర్మన్ దావ వసంత, జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నాయకులను సమయాత్తం చేస్తున్నారు.వీరికి తోడు రాయికల్ పట్టణంలో గట్టి క్యాడర్ ఉన్న బీజేపీ పార్టీ నాయకులు గతం లో ఎంపీ,ఎమ్మెల్యే ఎన్నికల్లో సాధించిన మెజార్టీ ధీమా తో ఈ సారి ఎలాగైనా చైర్మన్ పీఠం దక్కించుకోవాలని పావులు కదుపుతూ ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, జిల్లా, మండల నాయకులు గట్టి ప్రచారం మొదలు పెట్టారు. దీంతో చైర్మన్ పీఠం కారెక్కుంతుందా,లేక హస్తగతమవుతుందా, కమలం వికసిస్తుందా అన్న సందిగ్ధం నెలకొంది.

**- చైర్మన్ పీఠం పై "నూతన బిసి" నాయకుడు కన్ను.**

రాయికల్ మున్సిపల్ పీఠం జనరల్ కేటాయించగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,సామాజిక బీసీ నాయకుడు కన్ను వేసినట్లు సమాచారం. అధికార పార్టీలో నేతల మధ్య పోరు నడవడం, ప్రతిపక్ష పార్టీలో బలమైన నాయకులు తెరమీదకు రాకపోవడంతో చైర్మన్ పీఠం దక్కించుకోవాలని బీసీ నాయకుడు పావులు కదుపుతున్నారు. అన్ని పార్టీలతో అనుసంధాన కర్తగా వ్యవహరించిన నాయకుడు, చైర్మన్ పీఠం దక్కించుకోవాలని ఆశతో అధికార పార్టీ నాయకులను ప్రతిపక్ష పార్టీల నాయకులను సైతం కలిసినట్లు సమాచారం. అంతేకాకుండా చైర్మన్ పీఠం దక్కించుకోవాలని నేపథ్యంలో ఇప్పటినుండే తమ పానెల్ అభ్యర్థులను సైతం ఖరారు చేసుకున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి రాయికల్ మున్సిపల్ చైర్మన్ జనరల్ పీఠం అధికార పార్టీ నేతల మద్దతుతో బీసీ నాయకులకు హస్త గతం కానుందా అనే చర్చ పట్టణంలో జోరుగా చర్చ కొనసాగుతుంది.

# కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ కళ్లకు కనిపించడం లేదా?

**- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలో గత ఆరు సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనిపించడం లేదని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మండిపడ్డారు. ఆదివారం కరీంనగర్‌లో పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, నగరంలోని అభివృద్ధి రహదారులు, వీధి దీపాలు, పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, హైలాండ్ జంక్షన్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సిస్టమ్, 24/7 తాగునీటి సరఫరా, వైకుంఠధామాలు వంటి సౌకర్యాలు కాంగ్రెస్ నేతలకు కనబడటం లేదని విమర్శించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో గత ఆరు సంవత్సరాల్లో నగరాభివృద్ధికి దాదాపు రూ.1000 కోట్ల నిధులు, అదనంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి తదితర పనులకు రూ.200 కోట్లు తీసుకువచ్చామని తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా కాంగ్రెస్ నగరాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని, అదే వారి వైఫల్యానికి నిదర్శనమన్నారు.అబద్ధాలు, అవాస్తవ ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఫలించవని, రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి మేయర్ పీఠం అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నారని సునీల్ రావు స్పష్టం చేశారు.

## ఉద్యోగుల సంక్షేమానికి కృషి

**- ఆర్టీసీ రిటైర్డ్ డైరీ ఆవిష్కరించిన ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



కార్మికుల, ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుం దని, వారి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని విఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర 2026 డైరీని సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం, తాను కట్టుబడి ఉన్నానని, దాంతో పాటు కొన్ని సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందరికి అందేలా తాను చూసుకుంటానని, ఆ బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మార్త రవీందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిగా కొనసాగుతున్న అన్నదానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతినెల అమావాస్య రోజు శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏడాదిగా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సేవా సమితి ఏడాదిగా అన్నదానం నిర్వహించడం అభినందించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ హుజురాబాద్ సిఐ కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరై అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్, సుద్దాల హరి శంకర్, నార్ల రాజేందర్,గర్రెపల్లి క్యాస ఉపేందర్, శ్రీనివాస్, క్యాస చక్రధర్, నూక శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, శీల రాజేంద్ర ప్రసాద్, చందా చంద్రగుప్త, నార్ల నారాయణ, రేణికుంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేతిగల్ లో అర్ధరాత్రి దొంగల బీభత్సం

**-రూ. 4 లక్షల విలువ గల రెండు తులాల బంగారం, 12 తులాల వెండి, కీలక పత్రాలు అపహరణ**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో దొంగలు అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి నగదు, బంగారం, వెండితో పాటు భూమికి సంబంధించిన కీలక పత్రాలను దొంగిలించిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. గ్రామానికి చెందిన కొక్కిరాల కిషన్ రావు (తండ్రి లక్ష్మణ్) ఇంట్లో శనివారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.... దొంగలు ఇంట్లో ఉన్న సుమారు రూ. 4 లక్షల విలువ చేసే రెండు తులాల బంగారం, 12 తులాల వెండి, బ్యాంక్ పాస్ బుక్కులు, పట్టా పాస్ బుక్కులు అపహరించారు. సమాచారం అందుకున్న వెంటనే జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో సిసి కెమెరాల ఫుటేజ్ సేకరించడం, అనుమానితుల కదలికలపై నిఘా పెంచడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. గమనించదగిన విషయం ఏమిటంటే, గత రెండు నెలల క్రితం కనపర్తి గ్రామంలో ఇదే తరహాలో దొంగతనం జరిగింది. ఆ ఘటనలో ఒక ఇంట్లో నుంచి పావు తులం బంగారం, భూమికి సంబంధించిన పట్టా పాస్‌బుక్ దొంగలు ఎత్తుకెళ్లారు. వరుస దొంగతనాల నేపథ్యంలో ఒకే గ్యాంగ్ ఈ ఘటనలకు పాల్పడుతుందా... అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో బేతిగల్ గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి పహారా పెంచాలని, ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు సూచించారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
సోమవారం 19 జనవరి 2026 

# వైభవంగా మాఘ అమావాస్య జాతర

**- వెల్లి విరిసిన ఆధ్యాత్మికం... - భక్తులతో సందడిగా మారిన మాండవ్య నది తీరం**

**- మల్లారెడ్డిపేట అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య గంభీరావుపేట**

మాఘ అమావాస్య జాతరతో గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట మాండవ్య నది తీరం భక్తులతో సందడిగా మారింది. అనాదిగా వస్తున్న సాంప్రదాయాలకు అద్దం పడుతూ మండల వ్యాప్తంగా ఆదివారం జాతరలకు భక్తులు పోటెత్తారు. జాతరకు జనం తరలి వెల్లి భక్తి శ్రద్ధలతో ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

**- మాండవ్య నది తీరాన హనుమాన్ నామస్మరణ**

గంభీరావుపేట మండలంలోని భీముని మల్లారెడ్డిపేట మాండవ్య నది తీరాన కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి జాతర మహోత్సవం భక్తుల సందడి మధ్య ఘనంగా నిర్వహించారు.



ఈ జాతర మహోత్సవానికి వివిధ రాజకీయ, పరిపాలనా, ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, మాజీ టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీంద ర్రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే డి.ఎస్.పి నాగేంద్ర చారి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, బీసీ సంక్షేమ సంఘ అధికార ప్రతినిధి పర్స హన్మండ్లు, సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై అనిల్ కుమార్‌లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. గ్రామంలో భక్తి వాతా వరణం వెల్లివిరిసింది. ఈ జాతర విజయవం తంగా నిర్వహించడంలో ఆలయ చైర్మన్ జక్కు నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు విశేష కృషి చేశారు.



## ఘనంగా దుబ్బ రాజన్న జాతర

**- సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పీటిసి**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో మాఘమాస సందర్భంగా ఆదివారం రోజున సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణలో దుబ్బ రాజన్న జాతర అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం లో చందుర్తి మాజీ జెడ్పీటిసి నాగం కుమారు పాల్గొని ఆలయంలోని సీతా రామచంద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మాఘమాస సందర్భంగా గ్రామంలో జరిగే ఈ జాతర ఉత్సవానికి మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకుంటారని కోరిన కోరికలను తీర్చే కొండంత దేవుడు సీతారామచంద్ర స్వామి అని స్వామి వారి కృపా కటాక్షములు మండల ప్రజలపై ఉండి ప్రజలు ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జోగాపూర్ సర్పంచ్ సహనాజ్ -సమీర్, మర్రిగడ్డ సర్పంచ్ దూధి మనిషా-శ్రీనివాస్ రెడ్డి, ఆశిరెడ్డి పల్లె సర్పంచ్ బొజ్జ మల్లేశం, ఉపసర్పంచ్ గంట మల్లేశం, నాయకులు నాగం గణేష్, రాజు, రవి, ప్రవీణ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఎమర్జెన్సీ సమయంలో వైద్యం ఖర్చుల నిమిత్తం పేద కుటుంబాలకు భరోసా ఇచ్చే పథకమే సీఎం రిలీఫ్ ఫండ్ అని అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరేళ్ల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సిరిసిల్ల పట్టణం 13వ వార్డులో అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరేళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుల వద్దకు స్వయంగా వెళ్లి చెక్కు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆపదలో అందించినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శత వసంతాల ముగింపు బహిరంగ సభకు తరలిన సిపిఐ నాయకులు

**సూర్య, ఇల్లంతకుంట**



సిపిఐ పార్టీ అవిర్భావించి నూరేళ్లు నిండి, పూర్తయిన సందర్భంగా ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో ఊరేగింపు, భారీ బహి రంగ సభకు ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా, మండల సిపిఐ పార్టీ,అనుబంధ సంఘాల నాయ కులు భారీగా తరలివెళ్లారు. జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, ఇల్లంతకుంట మండల కార్యదర్శి కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి,జిల్లా కమిటి సభ్యులు మంద అనిల్,సావనపెల్లి మల్లేశం, శ్రీహరి, రాములు,ఆగయ్య, ఆదర్శ్ ప్రవీణ్ తదితరులున్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**- గొల్లపల్లెకు ప్రథమ, తిప్పపూర్‌కు ద్వితీయ బహుమతులు**

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని గొల్లపల్లెలో గ్రామ సర్పంచ్ రడం లక్ష్మి, పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిశాయి. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గొల్లపల్లి చింతలకుంటపల్లి క్రిడాకారులకు,యువతకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. తిప్పాపూర్, గొల్లపల్లి గ్రామాల జట్టులు ఫైనల్లో గొల్లపల్లి జట్టు ప్రథమ స్థానం సాంధించింది. జట్టు సభ్యులను సర్పంచ్ రడం లక్ష్మి ప్రవీణ్, ఉపసర్పంచ్ ఓరుపుల లక్ష్మన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఏంద్ర చందన్,మాజీ డైరెక్టర్ మీసర గండ్ల అనిల్ కుమార్, కేటీర్ సేన అధ్యక్షులు ఓరుపుల రాములు, యువ నాయకులు పొట్ల అనిల్, క్రీడాకారులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సితార ప్రైవేట్ హాస్పటల్

**సూర్య బోయినపల్లి**



మండలములోని మానువాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో సితార ప్రైవేట్ హాస్పటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి చెవి, ముక్కు, గొంతు, జనరల్ సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జనగాం జితేందర్, వార్డు సభ్యులు ఈరవేణి రమేష్, గంగాధర రాజలింగం, జనగాం లక్ష్మన్, శ్రీధర్, పర్శరాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేమున్నాం సంస్థ నిరుపేద కుటుంబానికి చేయూత...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల మండల కేంద్రంలో చెందిన ఇస్కిల్ల నారాయణ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.5 వేల గల నిత్యావసర సరుకులను అందజేశారు. నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు దేవరాజు, నరసయ్య, బాబు, పద్మయ్య, పరశురాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్ధంతి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ బస్టాండ్ ఆవరణలో గల టిడిపి గద్దె వద్ద టిడిపి మండల అధ్యక్షులు లింగంపల్లి నెంబర్ వెంకటి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు వర్ధంతి ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి వెంకట్ నర్సు, నేరెళ్ల పోచయ్య, లింగంపల్లి ముత్తయ్య, లక్కర్సు రాములు, మెంగాని హన్మాండ్లు, స్వామి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారమే సెస్ సంస్థ లక్ష్యం

**- మల్కపేటలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన సెస్ వైస్ చైర్మన్**

**సూర్య కోనరావుపేట**



విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, రైతులకు విద్యుత్ పరంగా ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న లో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి సెస్ వైస్ చైర్మన్ నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు, వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఎదురైనా సెస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కట్లే బీరయ్య, సెస్ ప్రతినిధులు ఎక్కలదేవి పుట్టయ్య, కుంట వెంకటేశం, వార్డు సభ్యులు, సెస్ ఏఈఈ దివ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం, రైతులు నాగయ్య, పోసయ్య, రాజు, చంద్రయ్య, లచిరెడ్డి, దేవరాజు, దేవయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపాకలో వైద్య శిబిరం విజయవంతం

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని రేపాక గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ కాత మల్లేశం, పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ సుప్రీం హాస్పిటల్ డా. తిరుపతి నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది. శిభిరంలో 300 మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ ఉచితంగా సుమారుగా రూ.75 వేల విలువ మందులను అందజేశారు. గ్రామ స్థులకు వైద్య శిభిరం ఏర్పాటుకు సుప్రీం హాస్పిటల్ వైద్యులు తిరుపతి కోరగా, శిబిరంలో 300 మంది సద్వినియోగం చేసుకున్నట్లు సర్పంచ్ కాత మల్లేశం తెలిపారు. డా. సిరవేణి తిరుపతి,డా. ద్యావ రాంరెడ్డి సుప్రీమ్ హాస్పిటల్ వారికి గ్రామ ప్రజల పక్షాన సర్పంచ్, పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాబు, సంకటి రాజుయాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

సోమవారం 19 జనవరి 2026



# లక్కీ డ్రా పేరుతో చక్కర్లు కొడుతున్న రసీదులు

## - సోషల్ మీడియా వేదికగా ప్రచారం - 500, 1000కే ఇండ్లు బహుమతులా?

**సూర్య మల్లాపూర్**

లక్కీ డ్రా పేరుతో కొత్త మోసాలకు తెరలేపుతున్న రసీదులు మండలంలో జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తూ ఇళ్లు, వాహనాలు, ఖరీదైన వస్తువులు ఇస్తామంటూ అమాయక ప్రజలను ఆకర్షించి కొందరు నగదు దోచుకుంటున్నారని మండల ప్రజల బహిరంగంగానే చర్చిస్తున్నారు. పెద్ద మోసానికి పేదలనే ఎంచుకున్నట్లు ఆశావాదులను ఆసరా చేసుకుని స్కీం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి మండలాల వారిగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా డ్రాలో పాల్గొంటే కచ్చితంగా బహుమతి అన్నట్లుగా




ప్రచారం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. అయితే ఈ లక్కీ డ్రా నిర్వహణ చట్టబద్ధతతో జరుగుతుందా? కోటి విలువ గల ఇళ్లు, లక్షలు గల వాహనాలు, బహుమతులు అతి తక్కువ ధరకు ఆఫర్ అనడంతో కూపన్ల కోసం జనాలు ఎగబడుతు న్నారు. ఆశకు హద్దు లేదనట్లు కొందరు అధికారులు కూడా కూపన్ల కోసం డబ్బులు చెల్లించినట్లు వినికిడి. లక్కీ డ్రా నిర్వహణల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తే సహించేది లేదని సంబంధిత అధికారులు హెచ్చరిస్తున్నప్పటికి నిర్వహకులు అధికారుల మాటల లెక్కచేయడం లేదుఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ. ఈ లక్కి డ్రా నిర్వహణ పై ఉన్నతాధికారులు దృష్టి సారించి అమాయక ప్రజలు మోసకపోకముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అన్నపూర్ణ ట్రస్ట్ అధ్వర్యంలో మహా ప్రసాదం

**- పాల్గొన్న భారత్ సురక్ష సమితి నాయకులు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు మురికి రమణ, చకిణం ప్రసాద్, సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజున మహా ప్రసాదం నిర్వహిస్తున్నారు. ఆదివారం జగిత్యాల విద్యానగర్ రామాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ అమవాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరు పేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యం ఇదని, అన్నదానం జరిగే చోటకు భగవంతుడు పేదవారి రూపం దాల్చి వస్తాడని పురాణాలు చెపుతాయని అన్నారు.గత కొన్ని నెలలుగా ప్రతి అమవాస్య రోజు పేదలకు చేసే అన్నదానంతో ఎంతో పుణ్యం, ఆత్మసంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు. అన్ని దానాలకెల్ల అన్నదానం గొప్పదని, ప్రతి ఇదేస్ఫూర్తితో ఏదో ఒక రూపంలో దానాలను చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, మాజీ కౌన్సిలర్ ఆరవ లక్ష్మి , అక్కినపెల్లి కాశీ నాదం, కొక్కుల ఆంజనేయులు, కొత్తకొండ బలన్న, పన్నటి విఠల్, నారెందుల శ్రీనివాస్, తౌతు రామచంద్రం, శ్రీనివాస్, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రం అంగడి బజార్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొడిమ్యాల మండల తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు, కొడిమ్యాల గ్రామ ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు. ఎన్టీఆర్ సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జెల కరుణాచారి, మండల బీసీ సెల్ అధ్యక్షులు, కొడిమ్యాల గ్రామ 5వ వార్డు మెంబర్ రాపర్తి నర్సింగారావు, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దోపతి సత్యం, కొడిమ్యాల గ్రామ అధ్యక్షులు కట్టేకోల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. అలాగే అంకం జనార్దన్, గడ్డమీది గంగయ్య, కొండ అనిల్, వేములవాడ సతయ్య, వడ్లకొండ హన్మండ్లు, బోగ గణేష్, వేముల రవి, చెన్న దేవయ్య, సురేష్, సంపూనూరి ఆంజనేయులు, చిట్టిపెల్లి గణేష్, సతీష్, నరేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు తాటిపల్లి గురుకుల విద్యార్థిని ఎంపిక

**సూర్య మల్యాల**



హిమాచల్ ప్రదేశ్‌లో ఈ నెల 19 నుండి 23 వరకులో జరిగే జాతీయ స్థాయి అండర్ 19 కళాశాలల కబడ్డీ పోటీలకు మల్యాల మండలం తాటిపల్లి గురుకులం పాఠశాల విద్యార్థిని ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాస హారిక ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మానస,పి.ఈ.టి. బి.మధులిక తెలిపారు.హారిక గత అక్టోబరులో మహబూబాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 కళాశాలల కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచింది. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు ప్రాతినిత్యం వహించడం జరుగుతుంది. ఈ విద్యార్థిని ఎనిమిది సార్లు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మానస మాట్లాడుతూ హారిక మన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టులో స్థానం సాధించడం మనకళాశాలకు పాఠశాలకు ఎంతో గర్వ కారణమని, అదేవిధంగా హారిక జాతీయ జట్టులో స్థానం సాధించడంనకు అహర్నిశలు కృషి చేసి శిక్షణను ఇచిన పి.ఇ.టి మధులికను ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## వేగం వద్దు - ప్రాణాలు ముద్దు

**- ఎస్సై చిరంజీవి**

**- ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు**

**సూర్య కోరుట్ల రూరల్**



రోడ్డు భద్రత తావారోత్సవాల్లో భాగంగా కల్లూరు సర్పరాజు పూర్ యువకులకు డ్రైవింగ్ గురించి సాయి చిరంజీవి అవగాహన నిర్వహించారు. యువత ద్విచక్ర వాహనాలపై అతివేగంగా వెళుతున్నారని ప్రమాదకరమని తెలిసినా వారి నడవడికను మార్చుకోలేకపోతున్నారని నెమ్మదిగా వెళ్లి ప్రాణాలను రక్షించుకోవాలని అతివేగం ప్రమాదకరమని ఎస్సై చిరంజీవి వాహన చోదకులకు తెలిపారు. ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్ప రాజపూర్ గ్రామ సర్పంచ్ నత్తి రాజ్ కుమార్ కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్లు వన తడుపుల అంజయ్య సిహెచ్ రమేష్ వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రయాణ ప్రయాణం చేసేటప్పుడు ముందు జాగ్రత్తగా హెల్మెట్ ధరించవలసిందిగా అలాగే కారులో ప్రయాణం చేస్తే సీట్ బెల్ట్‌ను దరించాలని ఎస్సై చిరంజీవి సూచించారు.

## రాజారాంపల్లిలో ఎన్టీర్ 30 వర్ధంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లిలో తిరుమల బట్టల షాపు వద్ద,తెలుగుదేశం పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సదాశివ్ గుప్త ఎన్టీ రామారావుకు పూలమాలవేసి గణ నివాళులు అర్పించారు.అలాగే ప్రయాణికులకు స్వీట్లు ఆరోగ్య పెరుగు కప్స్ పండ్లు పంపిణీ చేశారు.సముద్రాల రమేష్ గుప్తా,మడప సత్యనారాయణ,ఎన్టీ రామారావు అభిమానులు శివ శ్రీనివాస్, లక్ష్మణ్, రవి కిరణ్ చంద్రయ్య దాసు సతీష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లాకు చెందిన ఎనిమిది మంది లబ్బిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన సుమారు 2 లక్షలు రూపాయలు విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దావ సురేష్, అయిల్నేని సాగర్ రావు,సాగి సత్యం రావు,వొళ్ళాల గంగాధర్,దయ్యాల మల్లారెడ్డి,కుడిక్యాల సర్వేశ్వర్,ఆరవెల్లి లక్ష్మణ్,యశ్వంత్ రావుపేట రాజు, పడిగేల గంగారెడ్డి,గంగిపెల్లి వేణుమాధవ్,నీలి ప్రతాప్, ప్రశాంత్ రావు,వేణు,శేఖర్ రావు,గంగిపెల్లి శేఖర్, ఏలమద్రి కిషోర్,లక్ష్మీపూర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసిని అందించిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన సామల్ల సంజీవ్ జీర్ణ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేసుకొనే ఆర్థిక స్తోమత లేని పరిస్థితుల్లో రాయికల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి సంజీవ్ అనారోగ్య పరిస్తితి తీసుకువెళ్లారు.దీంతోనిమ్స్ లో చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2 లక్షల రూపాయల ఎల్‌ఓసిని వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరివెంట నాయకులు గట్టు సతీష్,క్యాదసు నాగయ్య, ముస్కు నారాయణ రెడ్డి, అజారీ, వినోద్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కన్న తల్లిదండ్రులను పోషించని కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో వారు తమ తల్లిదండ్రులను పోషిస్తు,బాగోగులు చూసుకుంటామని సమ్మతించి ఒప్పంద పత్రాలు సమర్పించి వెంట తీసు కెళ్లారు. జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయ కౌన్సిలింగ్ కేంద్రానికి ఆదివారం జగిత్యాల, మల్యాల, ధర్మపురి, మండల కేంద్రాలకు చెందిన కొడుకులను తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు పిలిపించి కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్,హన్మంత రెడ్డి, ప్రకాష్ రావు, సంజీవరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థుల విద్యా విజ్ఞాన విహారయాత్ర

**సూర్య,రాయికల్**

జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ రాయికల్ పాఠశాల విద్యార్థులు విద్యా విజ్ఞాన యాత్రలో భాగంగా హైదరాబాద్ మహానగరంలోని పురాతన కట్టడాలైన చార్మినార్, చరిత్రను గురించి వివరించే సాలార్జంగ్ మ్యూజియం పరిసరాల విజ్ఞానంలో భాగంగా జీవవైవిద్యమును గురించి తెలిపే నెహ్రూ జువాలజికల్ పార్క్, ఆధ్యాత్మికతను గురించి తెలిపే బిర్లా టెంపుల్, విజ్ఞాన పరిశోధన గురించి తెలిపే బిర్లా సైన్స్ ప్లానిటోరియం,సిద్దిపేట కోమటి చెరువులో విహారయాత్రలు చేశారు.ఇట్టి విద్య, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, చారిత్రాత్మక విహారయాత్రల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్,చిప్ప మల్లేశం, మండలోజు రవీందర్, ఉష కోల రాము, పద్మజ, వనిత, తిరుమల విద్యార్థులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 19 జనవరి 2026




# పేదలకు సొంతింటి కల సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - సుల్తానాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలోని 10, 12వ వార్డుల్లో అర్హులైన 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు భూమి పూజ చేసి ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ.. పట్టణంలో సొంతిల్లు లేని పేద ప్రజలు అనేక మంది ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇంటి ఓనర్లను చేస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇళ్లు కూడా అందించలేదని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమేష్, మున్సిపల్ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,అంతటి అనయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ, ఉట్ల వర ప్రదీప్, ఓదెల మల్లికార్జున దేవస్థాన కమిటీ డైరెక్టర్ సామల యమున, కాంగ్రెస్ నాయకులు దానాయక్ దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, చిలుక సతీష్, ఉస్తెం గణేష్, అమిరిశెట్టి రాజలింగం, పల్లా సురేష్, టీకే ప్రభాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేరుగు జ్యోతి, ఇప్పకాయల స్వప్న, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్అండ్ఆర్ కాలనీ సమస్యలను తీర్చాలని కలెక్టర్‌కి వినతి

## - సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని సింగరేణి ఆర్అండ్ఆర్ సమస్యలు తీర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం ఇచ్చినట్లు సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు తెలిపారు. రత్నాపూర్ గ్రామంలో సింగరేణి ఆర్జీ-3 యాజ మాన్యం లద్నాపూర్ భూనిర్వాసితుల కోసం నూతన ఆర్అండ్ఆర్ ప్లాట్లను ఏర్పాటు చేసిందని, సుమారు 650 ప్లాట్లు నిర్వాసితులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.నూతన లద్నాపూర్ ఆర్అండ్అర్ సైట్, పాత ఆర్అండ్అర్ సైట్, రాంనగర్, సి-2 క్వార్టర్స్, రామగిరిఖిల్లా నుంచి వచ్చే వరద నీరు మొత్తం నూతన ఆర్అండ్ఆర్ సైట్లోకి చేరుతుందని, గత వర్షాకాలంలో ఈ ఆర్అండ్అర్ సైట్ మొత్తం మునిగిపోయిందని, ఈ భారీ వరదనీరు / మురికి నీరు బయటికి వెళ్లడానికి నూతన ఆర్అండ్ఆర్ సైట్ నుండి కొత్తకుంట  నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు రైతుల పొలాలను సింగరేణి యాజ మాన్యం కొను గోలు చేసిందని, ఈ కొను గోలు చేసిన భూమిలో మట్టి కాలువ తవ్వించి వదిలివేసారు. దీంతో ఈ వరదనీరంతా ప్రభుత్వ పాఠశాల ప్రక్క నుండి, పాఠశాల లోపలి నుంచి పారుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రక్కనే మట్టి కాలువ ఉండడంతో ప్రహరీ గోడ లేకపోవడంతో ఎప్పుడైనా విద్యార్థులకు ప్రాణహాని జరిగే అవకాశం ఉందని,ఈ వరద నీరు పాఠశాల ప్రక్కనే ఉన్న కల్వర్టును సగం కూల్చివేసింది. ఎప్పుడైనా ఈ కల్వర్టు కూలిపోయే ప్రమాదం ఉందని, కల్వర్టు కూలిపోతే రత్నాపూర్‌కు రహదారి బంద్ అవుతుందని, నూతన ఆర్అండ్ఆర్ కాలనీ నుంచి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలకు తవ్విన మట్టి కాలువను డ్రైనేజీ గా నిర్మించాలని, పాఠశాల ఆవరణలో డ్రైనేజీ నిర్మించి పైన కప్పు వేయాలని, పాఠశాల విద్యార్థులకు ప్రాణహాని జరుగకుండా ప్రహరీ గోడ నిర్మించాలని, వరద నీరుతో సగం కూలిన కల్వర్టును తొలగించి బ్రిడ్జి నిర్మించాలని, ఈ బ్రిడ్జి ప్రాంతం నుంచి బొక్కల వాగులో కలిసే రత్నాపూర్ వాగు వరకు శాశ్వత మురికి కాలువ నిర్మించాలని,డ్రైన్ ప్రక్క నుంచి రత్నాపూర్ కు ఆర్అండ్ఆర్ సైట్ కు సిసి రోడ్డు నిర్మించాలని, మట్టి కాలువ తవ్వడంతో వరద నీరు రైతుల పోలాలోకి పోయి కోతకు గురి కావడం జరిగిందని, వీటిని పునరుద్దరించాలని తెలిపారు.

# గౌడ్స్‌కి ప్రాధాన్యత ఇచ్చిన పార్టీకే మా మద్దతు

## - పెద్దపల్లి గౌడ జేఏసీ డిమాండ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




గౌడ సామాజిక వర్గానికి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయంగా ప్రాధాన్యత కల్పించే పార్టీకే తమ మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని పెద్దపల్లి నియోజకవర్గ గౌడ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడ సంఘాల జేఏసీ నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్,పడాల కొమరయ్య గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్,పడాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో తమ సామాజిక వర్గానికి సుమారు 10 వేలకు పైగా ఓటర్లు ఉన్నారన్నారు. రాజకీయ పార్టీలు తమను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని మండిపడ్డారు. జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క గౌడ అభ్యర్థికి కూడా కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వక పోవడం శోచనీయమని, ఈ వివక్షను ఇకపై భరించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీలోని 36 వార్డులలో కనీసం 4 వార్డులను గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సహా అన్ని రాజకీయ పార్టీలను వారు డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే తమ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి టికెట్లు కేటాయిస్తుందో,ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సంఘం శ్రేణులన్నీ ఏకతాటిపై నిలిచి సంపూర్ణంగా మద్దతు తెలుపుతాయని ప్రకటించారు. గతంలో బాలసాని సురేష్ గౌడ్ వంటి నాయకులను భారీ మెజారిటీతో గెలిపించుకున్న చరిత్ర తమకు ఉందని గుర్తు చేస్తూ,రాజకీయ పార్టీలు తమ సామజిక వర్గం పై చిన్నచూపును వీడాలని కోరారు. ఒకవేళ తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే,రాబోయే ఎన్నికల్లో గౌడల ఐక్యతను తమ సత్తా ఏంటో రాజకీయ పార్టీలకు రుచి చూపిస్తామని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో గుర్రం సదానందం గౌడ్, బండారి సునీల్ గౌడ్, బండారి సుమన్ గౌడ్, బండి నరేందర్ గౌడ్,అడ్డిగుంట శ్రీనివాస్ గౌడ్,సతీష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితులు పాల్గొన్నారు.

# రూ.10వేలు పారితోషికం అందుకున్న వికేపి మైన్ జట్టు

**సూర్య, సెంటినరీ కాలనీ**




8వ కాలనీలో జోర్డాన్ ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. దీనిలో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జోర్డాన్ లెవన్‌పై వీకెపి మైన్ (సెంటినరీ కాలనీ క్రికెట్ క్లబ్) జట్టు ఘన విజయం సాధించడం జరిగింది. ఈ గెలుపులో సెంటినరి కాలనీకి చెందిన క్రీడాకారులు అద్భుతమైన ఆటతీరుతో కప్పును సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారు. టోర్నమెంట్ నిర్వహకులు ప్రైజ్ మనీ రూ.10,000/- లను గెలుచిన జట్టుకు అందిచడం జరిగింది.

# ఎలిగేడు గ్రామంలో ప్రతి ఆదివారం ‘స్వచ్ఛ దినం’గా సేవా కార్యక్రమం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం కేంద్రంలో ఆదివారం. గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఆదివారం రోజును స్వచ్ఛ దినంగా నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారుల ఇరువైపులా రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్ల చెదారాలు, పొదలు, వ్యర్థాలను తొలగిస్తూ శుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం వల్ల రహదారులు మరింత సురక్షితంగా మారడమే కాకుండా గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా మారుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కప్పల ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత ఈ విధంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్ వార్డ్ మెంబర్, మధు, నరేందర్, కార్తీక్, సేవా సభ్యులు, సతీష్, అడ్డగుట్ట తిరుపతి, అనిల్, నరేష్, ఓదెలు, వినోద్, మధుకర్, రవి, సుమన్, సురేష్, రోహిత్, కార్తీక్,నాగేంద్ర,సాయి, కిరణ్ పాల్గొన్నారు.

# పిల్లలను విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఆడనీయవద్దు

## - సర్పంచ్ వీరగోని రమాదేవి-శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**




పిల్లలను విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఆడనీయవద్దని లొంకకేసారం సర్పంచ్ వీరగోని రమాదేవి-శ్రీనివాస్  అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు  రామగిరి మండలం లొంకకేసారం గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల ద్వారా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి విద్యుత్ అత్యంత అవసరమని, అదే సమయంలో విద్యుత్‌ను జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యుత్‌ను నిర్లక్ష్యంగా ఉపయోగిస్తే ప్రమాదాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు. విద్యుత్ భద్రతకు తగిన సూచనలు తడిచిన చేతులతో స్విచ్‌లు, ప్లగ్‌లు తాకవద్దని, తెగిపోయిన విద్యుత్ వైర్లు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, అక్రమ విద్యుత్ కనెక్షన్లు వాడకూడదని తెలియచేసారు. సమస్యలను పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రజలు హత్యా రాజకీయాలు కోరుకోవడం లేదు

**- జెండా పట్టకుండానే పదవులు పొందిన మీకు నన్ను విమర్శించే నైతిక హక్కు లేదు**

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు**

సూర్య జగిత్యాల

జగిత్యాల ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడిన విధంగా హత్యా రాజకీయాలు కోరుకోవడం లేదని, జెండా మోయకుండానే టిడిపి లో చేరి ఎమ్మెల్యే టికెట్ తీసుకొని పదవులు అనుభవించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి తనను విమర్శించే నైతిక హక్కు లేదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో తనపై మాజీమంత్రి జీవన్ రెడ్డి చేస్తున్న తీవ్ర విమర్శలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఘాటైన వ్యాఖ్యలతో కౌంటర్ ఇచ్చారు. భారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక అంశంపై మాట్లాడారు. తాను సుప్రీం కోర్టు, స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని,అయితే పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు మాట్లాడే నైతిక హక్కులేదని



ఘాటుగా వ్యాఖ్యనించారు.తాను అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ జీవన్‌రెడ్డి ఇంటిపార్టీ కాదన్నారు. నరికే స్తామని ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని, అయితే జగిత్యాల ప్రజలు హత్యరాజకీయాలను కోరుకోవటంలేదని అభివృద్ధిని మాత్రమే కోరుకుంటున్నారని, ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే. బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తన గత చరిత్ర మరిచి తనపై పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట కాంగ్రెస్ పార్టీలో కొద్ది రోజులు తిరిగిన విద్యాసాగర్ రావు 1997లో టిడిపిలో జెండా మోయకుండానే టికెట్ సంపాదించి పదవులు పొందిన విషయం మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో ఏ స్థాయిలో అభివృద్ధి సాధించారో చూపించాలన్నారు. తమ తమ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పని చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తాను జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించేలా ముఖ్యమంత్రి, ప్రభుత్వంతో కలిసి ముందుకు వెళ్తానని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు కూసరి అనిల్, తోట మల్లికార్జున్, బద్దం జగన్మోహన్ రెడ్డి, గట్టు సతీష్, తిరుమలయ్య, శ్రీలత, మైనారిటీ అధ్యక్షులు ముజాహిద్, బిక్షపతి, ధూమాల రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం

సూర్య కరీంనగర్ టౌన్



కృషి యూత్ అసోసియేషన్ రేకుర్తి ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వం చేపడుతున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు భద్రత జాగ్రత్తలు, సూచనలు, వాహనదారులకు అవగాహన చేసినారు. రేకుర్తి లోని అంబేద్కర్ చౌరస్తాలో, శాతవాహన యూనివర్సిటీ కూడలిలో ఇతర ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల జరగకుండా వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని ఫ్లెక్సీ బ్యానర్, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేసినారు.రోడ్డు ప్రమాదాల నివారణ భద్రత సూచనల కరపత్రాలను వాహనదారులకు అందజేసి వివరించినారు, కృషి యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు చాలా ఎక్కువగా జరగడం వల్ల చాలా మంది మరణిస్తున్నారని, గాయపడుతున్నారని అన్నారు.వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని హెల్మెట్ ,సీటు బెల్టుతప్పక ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దన్నారు నిదానంగా వెళ్లాలని అన్నారు రోడ్డు ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బండారి చంద్రయ్య, దుర్గం లింగమూర్తి, దుర్గం శ్రీనివాస్, దుర్గం శేఖర్,బోర్లకుంట రేవంత్, జాడి అశోక్,బండారి సాయి కృష్ణ, కొండు కిరణ్ కుమార్,దుర్గం సాయికుమార్ బండారి రమేష్,దుర్గం అభిరాం,గోలే శశికాంత్,బండారి గణేష్ బాబు, దుర్గం సాయి నేత,గొర్రెపాటి దిలీప్, ట్రాఫిక్ కానిస్టేబుల్ అవగాహన చేసినారు.

## జాతీయ సెమినార్లో కీలకోపన్యాసం చేసిన ఎస్ఆర్ఆర్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్

సూర్య,కొత్తపల్లి

మహారాష్ట్రలోని బీడ్ జిల్లా అంబ జోగాయి తాలూకా కేంద్రంలో ఉన్న యోగేశ్వర మహా విద్యాలయ కళాశాల వారు జీవశాస్త్రాలలో వచ్చే నూతన ధోరణులు గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం ఉన్న అవకాశాలు మరియు సవాళ్లు అనే శీర్షిక పైన ఒకరోజు జాతీయ స్థాయి సెమినారు శనివారం రోజున నిర్వహించారు. ఈ ఒకరోజు జాతీయ సెమినార్ కార్యక్రమానికి హాజరై డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ కీలకోపన్యాసం చేసారు. డాక్టరు శ్రీనివాస్ గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం సమీకృత జీవశాస్త్ర విధానాలు వ్యవసాయంలో అవలంబించే నూతన పద్ధతులు అవకాశాలు మరియు సవాళ్లు అనే అంశంపై




సుదీర్ఘంగా కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వ్యవసాయ విధానంలో జీవశాస్త్ర నూతన పద్ధతులు అవలంబించి పర్యా వరణ సహిత కాలుష్య రహిత నూతన సమీకృత వ్యవసాయ విధానాలు అవలంబించే విధానాలు జీవ ఎరువుల ప్రాముఖ్యత జీవ ఎరువుల తయారీ మరియు వ్యాధి రహిత మొక్కల ప్రాముఖ్యత గ్రామీణ ప్రాంత వ్యవసాయ విధానాలు సుస్థిరమైన పర్యావరణ అభివృద్ధి కోసం చేపట్టాల్సినటువంటి చర్యలు రానున్న కాలంలో అవలంబించాల్సిన సమీకృత గ్రామీణ వ్యవసాయ విధానాలు మొదలైన అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. పిమ్మట సెమినార్ నిర్వాహకు లైన యోగేశ్వరి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు, కార్యనిర్వాహక సభ్యులు యోగేశ్వరి విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.వి. కనేట్కర్, సెమినార్ కన్వీనర్ డాక్టర్ సారిక, సంగీకర్‌లు, డాక్టర్ శ్రీనివాస్‌ని ఘనంగా సన్మానించారు.

## 20న తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

సూర్య, సెంటినరీ కాలనీ

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లో ఇందిరా పార్కు వద్ద జరిగే తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం తెలంగాణ స్తూపం వద్ద ఆదివారం పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం, తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షకు పెద్దపల్లి జిల్లా నిరుద్యోగ ఉద్యమ కళాకారులు ఆధ్వర్యంలో గోదావరిఖని రామగిరి,కమాన్‌పూర్ మండలాల కళాకారులు పోస్టర్ను ఆవిష్కరించారు ఈ యొక్క దీక్షకు అన్ని జిల్లాల నుండి అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొని మన నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని,ఈ యొక్క ప్రభుత్వాన్ని కోరుకుంటూ ఈ యొక్క పోరు దీక్షను విజయవంతం చేయాలని నిర్ణయించారు. పెద్దపల్లి జిల్లా కళాకారులు గాజుల రమేష్, వద్ల కొండ రవివర్మ,పులిపాక దేవా, పులిపాక బానయ్య,చిలుక సమ్మయ్య, దుబాసి శ్రీనివాస్, గోస్కుల రమేష్, తూండ్ల రాజయ్య, బుర్లగడ్డ రవి, పిట్టల రమేష్, బందెల సంపత్, పాల శంకరు, ఎండి రజాక్, సింగరవేణి సదానందం, రమణ చారి, ఐతోస్ రాజు, అనిల్, మహేష్, బియ్యాన్ని తిరుపతి, శ్రావణి, సౌమ్య, చిలుక రమ, పుష్పలత, అంజలి, స్వరూప, అలేఖ్య, రాణి, లావణ్య, కళ్యాణి కళాకారులందరూ పాల్గొన్నారు.



## రామప్ప ఆలయంలో బిఆర్ఎస్ నేత చెల్మెడ ప్రత్యేక పూజలు

సూర్య, వేములవాడ



వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో ఆదివారం రోజున రామప్ప రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు ఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, గ్రామ సర్పంచ్ కదిరి రాజు, ఉప సర్పంచ్ వేముల నాగరాజు, వైస్ ఎంపీపీ రవిచంద్రరావు, గోట్ల కుమార్, నాయిని రవి, మంత్రి రాజేశం, వేముల నాగరాజు, తిరుపతి, అక్షరాములు, వెంకటసాయి, ఆదిత్య, ప్రమోద్, కార్తీక్, మల్లేశం, కనుకయ్య తదితరులు హాజరయ్యారు.

## వడ్డెర సంఘం గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా అల్లేపు కొమురయ్య**

సూర్య చిగురుమామిడి



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో తెలంగాణ వడ్డెర జన చైతన్య సంక్షేమ సంఘం గ్రామ శాఖ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అల్లేపు కొమురయ్య,ఉపాధ్యక్షులుగా పల్లపు సుధాకర్, కోశాధికారిగా బత్తుల కళ్యాణ్,సెక్రటరీగా బత్తుల అజయ్,ప్రచార కార్యదర్శిలుగా బోదాసు రవి,కుంచపు సంపత్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బత్తుల రాజయ్య,వల్లపు సమ్మయ్య,బత్తుల రమేష్, మల్లేష్, చెన్నయ్య రాజు,పవన్,చిన్న మల్లయ్య,నాగరాజు,మహేష్, మల్లేష్, రాజయ్య,ఎల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుటపల్లి సర్పంచ్‌ను సన్మానించిన దత్తాత్రేయ

సూర్య రామడుగు



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో రామడుగు మండలం కోరుటపల్లి సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాక ర్యాదవ్‌లకు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా శాలువ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎగ్ మల్లేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కామ మల్లేష్ ప్రభుత్వ విప్పు బీర్ల బీరయ్య తూముకుంట అరుణ్ కుమార్ తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్‌గా కటుకం తిరుపతి

సూర్య గన్నేరువరం

గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్‌గా కటుకం తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం ఎల్ఎండీ కాలనీలో ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో జరిగిన సర్పంచుల సమావేశంలో యాస్వాడ గ్రామ సర్పంచ్ కటుకం తిరుపతిని ఫోరం మండల చైర్మన్‌గా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో చొక్కారావుపల్లె సర్పంచ్ ఏ.గోపాల్ రెడ్డి, కాసింపేట సర్పంచ్ కర్నే చంద్రయ్య, హన్మాజీపల్లి సర్పంచ్ నందికొండ అంజిరెడ్డి, గోపాల్పూర్ సర్పంచ్ ఆకుల కవిత-సంతోష్,చీమలకుంటపల్లి సర్పంచ్ జంగిటి ప్రకాష్, గుండ్లపల్లి సర్పంచ్ కాల్వ పద్మ-కొమురయ్య, గుండ్లపల్లి క్రాస్ రోడ్డు సర్పంచ్ చింతల అనిల్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కటుకం తిరుపతిని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి తో పాటు జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# ఉండడానికి ఇల్లు లేదు... పడరాని పాట్లు...

## - అధికారుల చుట్టూ తిరుగుతున్నా కరువైన కనికరం



**సూర్య, వీణవంక**

రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వారిది... తల దాచుకుందామంటే సరైన ఇల్లు లేదు. ప్రభుత్వం ఇచ్చే 'ఇందిరమ్మ' ఇల్లు తమ కష్టాలను తీరుస్తుందని ఆశపడ్డారు. గ్రామ కమిటీ సిఫార్సు చేసినా, రికార్డుల సాకుతో ఆ పేద కుటుంబానికి అన్యాయం జరుగుతోంది. చివరకు ఉన్న పూరి గుడిసెను కూడా కోతులు ధ్వంసం చేయడంతో, ఆ కుటుంబం ఆకాశమే కప్పుగా చలిలో వణుకుతూ కాలం వెళ్లదీస్తోంది. వీణవంక మండలం ఇప్పలపల్లిలో వెలుగుచూసిన ఈ హృదయ విదారక గాథ అందరిని కదిలిస్తుంది. వివరాల ప్రకారం... వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామం... ఇక్కడ నివసించే ఈదునూరి మురళి-స్వరూప దంపతులది నిరుపేద కుటుంబం. కూలీ పనులు చేసుకుంటేనే గానీ పూట గడవని స్థితి. ఉండడానికి సరైన ఇల్లు లేక ఒక పాత పూరి గుడిసెలోనే వీరు కాలం వెళ్లదీస్తున్నారు. వీరి దీనస్థితిని గమనించిన స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఈ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు. కానీ అధికారుల రికార్డులు వీరి ఆశలపై నీళ్లు చల్లాయి. గతంలోనే వీరికి ఇల్లు మంజూరైనట్లు రికార్డుల్లో చూపిస్తుండటంతో, ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాస్తవానికి తమకు ఎలాంటి ఇల్లు రాలేదని, కేవలం రికార్డుల్లో తప్పుల వల్ల తమకు అన్యాయం జరుగుతోందని మురళి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఉన్న పాత గుడిసెపై కోతులు దాడి చేసి బీభత్సం సృష్టించడంతో పరిస్థితి మరింత దిగజారింది. పై కప్పు సరిగ్గా లేక, చలి తీవ్రతకు ఆ కుటుంబం రాత్రిపూట నరకయాతన అనుభవిస్తోంది. బాధిత కుటుంబం మాటల్లో...మాకు ఇల్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నాం. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. రికార్డుల్లో ఇల్లు వచ్చిందని చెబుతున్నారు కానీ మాకు ఏ సాయం అందలేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మాకు న్యాయం చేయాలి." ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఈ నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వార్డుల రిజర్వేషన్ల తారుమారు

## - మాజీ కౌన్సిలర్ల ఆశలు చెల్లాచెదురు - కొత్త వార్డుల్లో పాగా కోసం ప్రయత్నాలు




**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీకి శనివారం జిల్లా కలెక్టర్ ప్రకటించిన రిజర్వేషన్ల జాబితా వల్ల ప్రస్తుత మాజీ కౌన్సిలర్ల ఆశలు చెల్లాచెదురయ్యాయి. జమ్మికుంటలో ఉన్న 30 వార్డులలో ఎస్సీ వార్డులు బిసి అయ్యాయి, బీసీ వార్డులు ఎస్టీ ఐయ్యాయి ఓసి వార్డులు బీసీ కాగా పురుషుల వార్డులు మహిళలకు కేటాయించారు 80 శాతం వార్డుల రిజర్వేషన్లు మారిపోవడంతో తాము ముందు వేసుకున్న ప్రణాళికలన్ని తలకిందులు అయ్యాయి మాజీ కౌన్సిలర్లతోపాటు వారితో పోటీపడి తృటిలో పరాజయం పొందిన అభ్యర్థులందరూ ప్రస్తుతం తలలు పట్టుకుంటున్నారు. పట్టణంలో తమకు అనుకూలంగా ఉన్న వార్డుల కోసం శనివారం సాయంత్రం నుండి తమ అనుచరులు సన్నిహితులు శ్రేయోభిలాషులతో నిర్విరామంగా మంతనాలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకులలో ఆందోళన ఎక్కువగా కనబడుతుండగా బిజెపి పార్టీలో మాత్రం నాయకులు నిదానంగా పరిస్థితులను అంచనా వేస్తున్నారు తమకు అనుకూలంగా ఉన్న వార్డులలో స్థానిక ఓటర్ల అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ఓ వైపు మున్సిపల్ చైర్మన్ ఎస్సి రిజర్వేషన్ కావడం మరోవైపు అధిక శాతం వార్డుల రిజర్వేషన్లు మారిపోవడంతో ఫ్యూర్ పొలిటీషియన్లు తమ పరిస్థితిపై నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు. అయితే రాజకీయాల్లో దీర్ఘకాలం కొనసాగాలంటే నిరంతరం లైవ్‌లో ఉండాలని అందుకోసం ఏదో ఒక పదవిలో ఉండాలని ఎక్కడో అక్కడ పోటీ పడక తప్పదని అభిప్రాయం వ్యక్తం చేసారు తమకు ఆశలు ఉన్న కొత్త వార్డుల వెతుకులాటలో నిమగ్నమై ఆయా వార్డుల్లో తిరుగుతూ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి తమ శక్తి యుక్తులను కేంద్రీ కరిస్తున్నారు. అదివారం అమావాస్య కావడంతో పలువురు రాశావాహులు బహిరంగంగా ఓటర్లను కలుసుకోకపోయినప్పటికీ అంతర్గతంగా ఫోన్ల ద్వారా తాము పోటీలో ఉన్నట్టు వారికీ సమాచారం చేరవేస్తున్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**సూర్య, కరీంనగర్**




కరీంనగర్ రూరల్ పోలీసులు ఆదివారం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని గుంటూరుపల్లి స్టేజి వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే బొమ్మకల్ గ్రామానికి చెందిన కాశీపాక మహేష్ అనునతడు తన యజమాని అయిన కాశీపాక శివకుమార్ ఆదేశాల మేరకుఅనుమతులు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తమ ట్రాక్టర్ నందు కరీంనగర్ వైపుగా తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని గుంటూరుపల్లి స్టేజి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు నిందితుల పై కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి

**- ప్రత్యేక చట్టం రూపొందించాలి**

**- జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య, కొత్తపల్లి**



దేశంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ఏదో ఒక రూపంలో జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి అని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచించి జర్నలిస్టులపై దాడులు అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు జర్నలిస్ట్ యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## సురక్షితమైన డ్రైవింగ్‌తో ప్రాణాలకు రక్షణ

**- హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు**

**సూర్య, హుజురాబాద్**

వాహనాల డ్రైవర్లు సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని, వాటి వల్ల మన ప్రాణాలే కాకుండా ఇతర ప్రాణాలకు రక్షణ కలుగుతుందని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాల పై లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. వాహనాల కండీషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని అన్నారు. పరిమితికి లోబడి వాహనాల లోడ్ ఉండాలని, వాహనాలు నిర్లక్ష్యంగా నడపడం, కండీషన్ లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలా మంది ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ప్రధానంగా రాష్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ లోడ్, రాంగ్ రూట్, కండిషన్ లేని వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలకు కారణమవుతున్నాయని అన్నారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు విశ్రాంతి తీసుకోకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం రోడ్డు భద్రత పై డ్రైవర్‌లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.



## వైభవంగా ప్రారంభమైన శైశిర నవరాత్రోత్సవాలు

**సూర్య, కరీంనగర్**



మాఘమాసంలో భాగంగా కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆదివారం నుండి శైశిర నవరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమైనాయి. శ్రీ దుర్గాభవాని అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం. మహా హారతి, ధ్వజారోహణ కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శైశిర నవరాత్రులలో భాగంగా 22 గురువారం డుండీ చతుర్థి పురస్కారించుకుని ఉదయం 11 గంటలకు లక్ష్మి గణపతి స్వామి వారలకు విశేషా అభిషేకం, విశేష అలంకరణ, హారతులు. పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. 23 శుక్రవారం వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి సరస్వతి అలంకరణ, ప్రత్యేక పూజలు, 25 ఆదివారం రథసప్తమి పురస్కారించుకుని విశేష పూజలు, 27 మంగళవారం ఉదయం చండీహోమం, మహా పూర్ణాహుతి, విశేష హారతి, పూజలు జరుగుతాయని భక్తులు ఈ ఉత్సావాలల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, మాజీ కార్పోరేటర్ వంగల శ్రీదేవి పవన్‌కుమార్, భక్తులు పాల్గోన్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



ఇటీవల క్రికెట్ ఫెదరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు పి.శ్రీరిత్విక్, జి.అభిలాష్‌లు అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 19 నుండి 22 వ తేదీ వరకు క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరగనున్న 36వ జాతీయ స్థాయి సీనియర్స్ మెన్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు జి.మహేష్, యస్.రాజు, సాజన్‌లు పాల్గొన్నారు.

## కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య, కరీంనగర్**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు శ్రమించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు తప్పకుండా నామినేటెడ్ పదవులు దక్కుతాయని కాంగ్రెస్ పార్టీ కరీం నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు హామీ ఇచ్చారు. ఎవరు కూడా నిరుత్సాహపడవద్దని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తను ఆర్థికంగా, రాజకీయంగా అన్ని విధాలా బలోపేతం చేస్తానని ప్రమాణం చేసి చెబుతున్నానన్నారు. ఆదివారం సాయంత్రం 29వ డివిజన్ కిసాన్ నగర్‌లో తాంద్ర శంకర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ కార్యా లయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ సర్వే ఆధారంగా అధిష్టానం టికెట్లు కేటాయిస్తుందని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని న్యాయం జరుగుతుందన్నారు. జీడి రమేష్,కల్వల రామచందర్, మహేష్ వంటి సీనియర్ నేతలకు నామినేటెడ్ పదవులు దక్కేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలంతా సమష్టిగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్య క్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల నిర్వహణ

**సూర్య, గన్నేరువరం**



గునుకుల కొండాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా యువకులకు క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఆదివారం ఫైనల్ మ్యాచ్లో రాకేష్ టీం హర్ష టీం ఆడగా రాకేష్ టీం విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ పాలకవర్గ సభ్యులు ఉప సర్పంచ్ రాజు హరీష్ గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గుండెపోటుతో సీనియర్ పాత్రికేయులు బాలే మృతి

## - ఆనంద సమయంలో అనంత లోకాలకు....

## - ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సంతాపం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

బాలే శివప్రసాద్ ఆనందంగా కుటుంబంతో గడపాల్సిన సమయంలో అనంత లోకాలకు వెళ్ళిపోయారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉషన్న పల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బాలె శివప్రసాద్ (సూర్య) గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం మండల కేంద్రంలో రోజువారీల వార్తల సేకరణ కోసం వెళ్లగా అస్వస్థతకు గురికావడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అప్పటికి నయం కాకపోవటంతో అనంతరం కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్య చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**- ఆనంద సమయంలో అనంత లోకాలకు....**

బాలే శివప్రసాద్ కు ఇద్దరు కుమారులు అజయ్, హర్ష వర్ధన్. అజయ్ కి ఆరు నెలల క్రితం ఆర్ అండ్ బి లో ఏ ఈ ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఇటీవల హర్ష వర్ధన్ కూడా బిటెక్ పూర్తి చేసి సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ ఉద్యోగం సాధించారు. భార్య వసంత గృహిణి. ఇన్ని రోజులు కష్టపడి వారిని ఒక హోదా లో చూసే సంతోషంను చూడలేకపోయారు. ఆనంద సమయంలో అనంత లోకాలకు వెళ్ళి పోయారు. ఆయన మృతి తో వారి కుటుంబంలో విషాదం నిండింది. కుటుంబీకుల రోదనలు అక్కడకు వచ్చిన పలువురిని కంట తడి పెట్టించాయి.



**- చిరునవ్వు పలకరింపు...**

**నిత్య కృషివలురు..**

మాటకారి...చిరునవ్వు తో పలువురిని పలకరించే వాడు. కష్టజీవి.... ఆయన పౌరాణిక నటుడు... ఆయన నటన తో పలువురిని మంత్ర ముగ్ధులను చేసేవారు. రామాయణ, భాగవతం వంటి పౌరాణిక నాటకాల్లో దిట్ట. ఈనాడు, ఆంధ్ర ప్రభ, సూర్య వంటి పత్రికలలో పనిచేసిన అనుభవం. నిత్య కృషివలురు బాలే అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**- పలువురి పరామర్శ....**

బాలే శివప్రసాద్ మృతి వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి లు వేరు వేరు గా పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ లు గోపగాని సారయ్య గౌడ్, వంగల తిరుపతి రెడ్డి, లంక సదయ్య, మాజీ ఎంపీపీ నునేటి సంపత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ తుల మనోహర్ రావు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు శివప్రసాద్ భౌతిక యాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

**సూర్య విలేకరుల సంతాపం**

కాల్వశ్రీరాంపూర్ విలేకరి బాలె శివప్రసాద్ మృతి పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా విలేకరులు, బ్యూరో ఇంచార్జి బోనాల వెంకటేష్ సంతాపం తెలియజేసారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**బాలే మృతి బాధాకరం...**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

బాలే శివప్రసాద్ అకస్మాత్తుగా మృతి చెందటం బాధాకరమని అన్నారు. ఆయన ప్రజాసమస్యల పరిష్కారం కోసం, వార్తల సేకరణలో ముందుండేవారని తెలిపారు. ఆయన మృతి మండలం లో తీరని లోటు అన్నారు. ముందుగా పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళలర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యం కలిగించారు.

# చెట్టు నరుకుడే..... సింగరేణి సోలార్ పెట్టుడే.... ఆపేదేవరు...!

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఆర్జీ-3 డివిజన్ లో 37 మెగావాట్ల సోలార్ ( సౌర శక్తి) పవర్ ప్లాంట్ కు టెండర్లు పూర్తి అయ్యాయి. ఆర్జీ-3 లో ఇప్పటికీ రెండు ఫేజ్ లలో సోలార్ ప్లాంట్ లు పెట్టగా, మూడో ఫేజ్ లో వృధా స్థలాలలో మరో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్-2021 వ సంవత్సరంలో 250 ఎకరాలలో రూ.200 కోట్ల తో 50 మెగావాట్ల సోలార్ ప్లాంట్ నిర్మించగా, విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఇక రెండో పేజ్ లో అక్టోబర్- 2022 లో 105 ఎకరాలలో రూ.126 కోట్లతో 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు టెండర్లు పూర్తి అయ్యాయి. డిసెంబర్-2023లో పూర్తి కావాల్సిన ఈ పనులు ఇంకా ఇప్పటికి పూర్తి కాలేదు.

**- మూడో ఫేజ్ సోలార్ కు రూ.204 కోట్లు :**

సెంటినరీ కాలనీ పరిసర ప్రాంతాలలోని వృధా స్థలాలలో, ఓసీపీ-1 డంప్ యార్డ్ (మట్టి కుప్పల) లపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఓసీపీ-1 ఓబి కుప్పలపై 70 ఎకరాల్లో, సెంటినరీ కాలనీలోని శ్రీలంక క్వార్టర్ లలో (జోన్-4) 23 ఎకరాలలో 17 మెగావాట్ల సోలార్, పాత శిశు మందిర్, జి.టి హాస్టల్ ఎదురుగా, జేఎన్టీయూ కళాశాల పక్కన, హార్టికల్చర్ కళాశాల పక్కన, ఈద్గా పక్కన ఉన్న 54 ఎకరాలలో 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. కాగా సెంటినరీ కాలనీ ప్రాంతంలో సుమారు 80 ఎకరాల్లో గతంలో పెంచిన 19 వేల వెదురు (బాంబో) మొక్కలు, మరో వెయ్యికి పైగా జిబ్రేగి, చింత, సింధు, మర్రి, రావి, జువ్వ, నారా వేప తదితర చెట్లను నరికి వేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ




కొరకు పెంచిన చెట్లన్నింటిని నరికి వేస్తున్నారు. నిన్నటి వరకు పచ్చదనంతో కానచ్చిన సెంటినరీ కాలనీ కాస్త బోసిపోయింది. కాలనీ చుట్టూ, క్వార్టర్లకు దగ్గరలో సోలార్ పలకలు కాన వస్తున్నాయి. మూడో విడత సోలార్ ప్లాంట్ నిర్మాణం కు 185 ఎకరాలలో రూ.204 కోట్లతో 37 మెగావాట్ల సోలార్ ఏర్పాటు చేస్తున్నారు. వృధా స్థలాలలో 5.9 కిలోమీటర్ల దూరం తో రూ.3 కోట్లు వెచ్చించి ప్రహరీ గోడ నిర్మిస్తున్నారు.

### సోలార్ నిర్మాణం వద్దు

**- తోట చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు**



సెంటినరీ కాలనీ ప్రాంతం లో సోలార్ ప్లాంట్ నిర్మాణం వద్దు. ఈ ప్రాంత ప్రజలకు సోలార్ ప్లాంట్ రోగాలు కలగజేస్తుంది. ప్లాంట్ నిర్మాణంలో సింగరేణి నిరంకుశ పాలన కొనసాగిస్తుంది.

### పర్యావరణ పరిరక్షణ దెబ్బ తింటుంది

**- పల్లె ప్రతిమ పీవీరావు, సర్పంచ్, రత్నాపూర్**



సోలార్ ప్లాంట్ల నిర్మాణంతో పర్యావరణ పరిరక్షణ దెబ్బతింటుంది. వేలాది చెట్లను తొలగించడం జరుగుతుంది. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెడుతున్నారు. చెట్లు పెరగగానే కొట్టివేయడం బాధాకరం. ప్రజల ఆరోగ్యం పై సోలార్ ప్రభావం చూపుతుంది.

### ప్రాణాలతో చెలగాటమాడుతున్న సింగరేణి:-

**- మొలుమూరి శ్రీనివాస్, బీజేపీ నాయకులు**



సింగరేణి యాజమాన్యం సోలార్ ఏర్పాటు చేసి స్థానికుల ప్రాణాలతో చెలగాటమాడుతుంది. ఇష్టారాజ్యంగా చెట్లు నరికి వందలాది ఎకరాలలో సోలార్ ఏర్పాటు చేయడం దురదృష్టకరం. సోలార్ రేడియేషన్ లో స్థానికులకు అనారోగ్య పరిస్థితులు తప్పడం లేదు. దీనికి బాధ్యులు ఎవరు.



# జన సంద్రమైన మానేరు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మాండవ్య నది తీరం జనసంద్రమైంది. మాఘ అమావాస్యని పురస్కరించుకొని మాండవ్య నది తీరాన వెలసిన మూడు జాతరలకు భక్తులు పోటెత్తారు.వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. సిరిసిల్ల మాండవ్య నది తీరాన వెలసిన శ్రీ గంగాభవాని కళ్యాణ మహోత్సవం, శ్రీ మల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవం,రామప్ప రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఆదివారం రోజున నేత్రపర్వంగా సాగింది.సిరిసిల్ల మాండవ్య నదిలో వెలసిన శ్రీ గంగాభవాని కళ్యాణ మహోత్సవానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.గంగపుత్రుల ఇలవేల్పోయిన గంగాదేవి జాతర నేత్రపర్వంగా సాగింది.నేటి ఉదయం ఐదు గంటల నుండి రాత్రి పది గంటల వరకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో స్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా పురవీధుల గుండా తీసుకువచ్చి మానేరు తీరంలో ప్రతిష్టి కళ్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. మరోవైపు సిరిసిల్ల మాండవ్య నది తీరాన వెలసిన శ్రీ మడల్లేశ్వర స్వామి దేవాలయంలో జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.రజక సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ జాతర వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు.రజక సంఘ మహిళలు పెద్ద సంఖ్యలో స్వామివారిని ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చి అక్కడ మడలేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల విందుగా నిర్వహించారు.వందలాది మంది భక్తులు తరలివచ్చి ఇట్టి కళ్యాణాన్ని తిలకించి అమ్మవారికి కోడి బియ్యం స్థాపించారు. మరోవైపు నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మానేరు నది తీరాన వెలసిన రామప్ప రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఇట్టి జాతర వేడుకలకు నాయి బ్రాహ్మణులు అని ఏర్పాట్లు చేశారు.వేలాది మంది భక్తులు తరలివచ్చి జాతర వేడుకలను విజయవంతం చేశారు.హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# కమనీయం మల్లికార్జునస్వామి కల్యాణం

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హాజరు

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలం మైలారం గ్రామంలోని స్వయంభూ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి వారి కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు దుడ్డు మల్లేశం, రాజు, పరుషరాములు, ఓదెలు, విలాసాగర్ కోటి, తిరుపతి, వడ్నాల నరసయ్య, యాస్వాడ తిరుపతి, అనంతరెడ్డి, మార్గం మల్లేశం,చంద్రయ్య, డాక్టర్ ఆంజనేయులు, రాజేశ్వరి, పురంశెట్టి బాలయ్య, గవ్వ వీరయ్య, ఉదయ్ రెడ్డి, కొమరయ్య తోపాటు పలువురు సర్పంచులు ఉన్నారు.



# యానం తరహాలో కోటిలింగాల పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి

**- మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్**



**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని ప్రముఖ చారిత్రాత్మక పుణ్యక్షేత్రం కోటిలింగాలను యానం తరహాలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మాజీ ఏఎంసీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తిపాక వెంకటేష్ ప్రభుత్వానికి సూచించారు. గోదావరి నదీ తీరాన ఉన్న ఈ ప్రాంతాన్ని గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల అవకాశాలు అనుకూలంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రణాళికతో నిధులు సమకూర్చి అభివృద్ధి పనులు చేపట్టిన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అవి ముందుకు సాగడం లేదని ఆయన ఆరోపించారు. తాజాగా పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి నది తీరా పర్యటక ప్రదేశమైన యానం ను మిత్ర బృందంతో ఆయన సందర్శించి అభివృద్ధికి కారణమైన పరిస్థితుల గురించి అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానం తరహాలో అభివృద్ధి కోసం కోటిలింగాల వద్ద అందమైన 'రివర్ ఫ్రంట్ల (నదీ తీర నడక దారి) గార్డెన్లు మరియు లైటింగ్ ఏర్పాటు చేపట్టి, బోటింగ్ సదుపాయాలకు పర్యాటకులను ఆకర్షించడానికి గోదావరి నదిలో స్పీడ్ బోట్లు, క్రూయిజ్ ప్రయాణాలు పునరుద్ధరించి, నది మధ్యన తీగలా వంతెన నిర్మాణం చేపట్టాలన్నారు. శాతవాహనుల మొదటి రాజధానిగా కోటిలింగాలకు ఉన్న చారిత్రక ప్రాధాన్యత, ప్రాముఖ్యతను చాటిచెప్పేలా మ్యూజియంను ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకులు బస చేయడానికి హరిత హోటల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి, కాటేజీలు నిర్మించాలన్నారు. రవాణా సౌకర్యంకై కోటిలింగాల ముఖద్వారం నుండి రోడ్డును విస్తరించి డివైడర్ తో లైటింగ్ ఏర్పాటు చేసి, పలు ప్రాథమిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. అభివృద్ధి చేసేందుకు అనుకూలంగా ఉన్న కోటిలింగాలను రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సందర్శించకపోవడం బాధాకరమన్నారు. పుష్కరాలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోటిలింగాల అభివృద్ధి పై దృష్టి సారించి నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో యానం తరహాలో అభివృద్ధి చెందేలా చొరవ చూపాలన్నారు. తెలంగాణలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బీసీలను మొండిచెయ్యి చూపింది

**- తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



**సూర్య కరీంనగర్**

మున్సిపల్ ఎన్నికలలో బీసీలను ఈ ప్రభుత్వం నిండా ముంచిందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామం టూ చేసిన డిక్లరేషన్ ద్వారా బిసి వర్గాల ఓట్లు దండుకోని అసెంబ్లీ ఎన్నికలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ను క్రమం గా కోత పెడుతుంది. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి కూడ దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి బిసిలను మోసం చేస్తూ వస్తుంది. దానిలో భాగంగానే తెలంగాణలో కూడ బీసీలను రాజకీయంగా పైకి రాకుండా అణచివేస్తోంది. ఈ మధ్యలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్ని కలలో బీసీ రిజర్వేషన్లను భారీగా తగ్గించడంతో చాలాచోట్ల బీసీలకు అవకాశాలు రాకుండా పోయాయి మళ్ళీ ఇప్పుడు మున్సిపల్ ఎన్ని కలలో కూడ అదే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరు స్తుంది. గత మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వే షన్ దక్కితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన లెక్కల ప్రకారం బిసిలకు ఈ రాష్ట్రంలో 56 శాతం ఉన్నపవారికి వారికి కేవలం 31.శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో చేసిన డిక్లరేషన్ నాలుక రాసుకోవడానికి పనికి రావడం లేదని బిసిలనుఅబశ్రీశ్రీ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రానున్న రోజులలో ప్రజా క్షేత్రంలో తగిన విధంగా గుణపాఠం తప్పదని కరీంనగర్ జాగృతి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల మన్నెంపల్లి గ్రామంలో మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య ఆధ్వర్యంలో మన్నేశీపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులుగా తాళ్లపల్లి కిరణ్ గౌడ్, ఉపాధ్యక్షులు పార్నంది మల్లేశం, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా వేముల దేవేందర్, బీసీ సెల్ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, మండల అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్ కు మండల నాయకులకి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతానికి అందరు కార్యకర్తలను కలుపుకొని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లటానికి సహాయ సహకారాలు తన వంతుగా కృషి చేస్తానని అందరి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ అభ్యర్థి అదిరిపోయే హామీలు

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల పరిధిలోని అలుగునూర్ 8 వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మీ అందరి ఆశీర్వాదం నాపై ఉండాలని ముంజ శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న మునిసిపల్ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.డివిజన్ అభివృద్ధి కోసం ఆదివారం మేనిపెస్టో రిలీజ్ చేశారు. అలుగునూర్ డివిజన్ పరిధిలోని ఆడబిడ్డ జన్మిస్తే రూ.10,116 డిపాజిట్, చౌరస్తా వద్ద ప్రయాణికులు, డివిజన్ ప్రజల సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్ నిర్మిస్తాను. డివిజన్లో ఎవరు మరణించిన దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ.5,000 వేలు, అలాగే స్మశాన వాటిక నిర్మాణం, డివిజన్ పరిధిలోని ఇంట్లో ఎవరైనా మరణిస్తే ఇల్లు వదిలిపెట్టిన వారికి తాత్కాలికంగా ఉండడానికి డివిజన్ పరిధిలోని బిల్డింగ్ నిర్మిస్తాను. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అలాగే నిరుపేదలకు వైద్యం అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ మంజూరుకు కృషి చేస్తాను. ముఖ్యంగా డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తాను.అభివృద్ధి దిశగా ప్రణాళిక పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక సహాయం గ్రామంలో ఎలక్ట్రికల్ లైట్లు చీకటి రహిత సమస్యలు, గ్రంథాలయం ఏర్పాటు వంటి 8 హామీలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు.పక్షపాతం లేకుండా పారదర్శక పాలన ప్రజలకు ప్రతి క్షణం అందుబాటులో ఉంటాను 8 వ డివిజన్ ప్రజల సహకారం తమకు తప్పకుండా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరాలతో సేవా దృక్పథం పెరుగుతుంది..

**- మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత- అనిల్**

**సూర్య తిమ్మాపూర్**



ఎన్ఎస్ఎస్ శిబిరాలతో విద్యార్థులు సేవా దృక్పథం పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ పొన్నం సునీత– అనిల్ గౌడ్ అన్నారు.మండలంలోని మన్నెంపల్లి లో రెండవ రోజు క్యాంపులో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ మరియు తిమ్మాపూర్ మండల సర్పంచ్ లా ఫోరం అధ్యక్షులు పొన్నం సునిత అనిల్ గౌడ్, ఉప సర్పంచ్ బూడిద కిషోర్, వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, యువకులు వాగేశ్వరి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చెన్నమల్ల చైతన్య, అధ్యాపకులు సత్యనారాయణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ సూచన మేరకు పాఠశాల ఆవరణలో మరియు బస్టాండ్, అలాగే వివిధ స్థలలో చెత్తను తీసి పరిసరాలు శుభ్రం చేశారు. ముఖ్య అతిథులుగా డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి, హుజురాబాద్ డిగ్రీ కళాశాల ఇన్చార్జి, రైన్ డ్యాన్స్ అకాడమీ ఇన్చార్జి కృష్ణ సరళ, ఫోక్ సింగర్ బుర్ర సతీష్ గౌడ్, ఎన్ఎస్ఎస్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత చుక్క శ్రీనివాస్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ చెన్నమల్ల చైతన్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**- కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్**

**సూర్య కరీంనగర్**



టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జనవరి 20 మంగళవారం ఉదయం 10:30 నుండి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయి అని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తెలిపారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా చైర్మన్, మడుపు మోహన్ నగరంలోని 66 డివిజన్లకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారు.కావున కాంగ్రెస్ పార్టీలోని అర్హత గల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తాము పోటీ చేయగల డివిజన్ నుండి దరఖాస్తులను సమర్పించుటకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు

## ఆలయాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూజలు

**సూర్య వేములవాడ**



మాఘ అమావాస్య సందర్భంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు ఆలయాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్య పల్లి గ్రామంలోని శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి,పట్టణంలోని నాంపల్లి లోని వీర బ్రహ్మేంద్ర స్వామి,అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలోని రామప్ప ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

**సూర్య, రాయికల్**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దైవం,విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జగిత్యాల జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ సోమ నారాయణ రెడ్డి అన్నారు.ఆదివారం రాయికల్ పట్టణంలోని అంగడి బజార్ లో గల తెలుగుదేశం పార్టీ జెండా గద్దె వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాన్య ప్రజలను పేదలను బడుగు బలహీన వర్గాల వారిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దినా ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్,కల్లెడ రాజరెడ్డి,బొల్లారపు రాజేశం,ఎస్.కె మున్వర్, మహమ్మద్ యూనిస్ ఖాన్,ఎలిగేటి చంద్రశేఖర్,సిద్ధల భీమయ్య,పల్లికొండ శ్రీను,తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ప్రజల సంక్షేమానికి చేసిన సేవలను నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సాగర్, జిల్లా నాయకుడు మోరే ప్రభాకర్, నాయకులు తిరుపతి యాదవ్, కొమురయ్య, రాములు, కోమల్ రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**- బిఎస్పీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్లోని పార్టీ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు ఊళ్లేందుల మహేష్ ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి అక్కి బాలకిషన్ తో కలిసి జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను అన్ని డివిజన్ లలో పోటీ చేయించడానికి నిర్ణయించినట్టు వారు పేర్కొన్నారు. అదేవిదంగా కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలలో పార్టీ జెండాను ఎగురవేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల పరిధిలో వున్న ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనారిటీ అగ్ర వర్ణ పేదలలో వున్న బహుజన సమాజం మొత్తం బహుజన్ సమాజ్ పార్టీ వెంట ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి



ఉల్లేందుల అరుణ్ కుమార్ మచ్చ సంపత్ మునుగురి నివాస్ కనకం రఘు సంతోష్ అరెల్లి రాజు కత్తి సాయి ముత్తగళ్ల సాయిరాం బివిఎఫ్ ప్రభాకర్ మ్యాక సాయి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్లో డా. తిరుకోవెల శ్రీనివాస్ కీలకోపన్యాసం

**సూర్య కరీంనగర్**



మహారాష్ట్ర రాష్ట్రం బీడ్ జిల్లా అంబజోగాయి తాలూకా కేంద్రంలోని యోగేశ్వర మహా విద్యాలయ కళాశాలలో జీవశాస్త్రాల్లో నూతన ధోరణులు -- గ్రామీణ ప్రాంత అభివృద్ధికి అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్లో ఎస్ఆర్ఆర్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి డా. తిరుకోవెల శ్రీనివాస్ కీలకోపన్యాసం చేశారు. గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి సమీకృత జీవశాస్త్ర పద్ధతులు, జీవ ఎరువుల వినియోగం, పర్యావరణహిత సాగు విధానాలు, వ్యాధిరహిత మొక్కల ప్రాముఖ్యతపై ఆయన వివరించారు. అనంతరం యోగేశ్వరి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. కనేట్కర్, సెమినార్ కన్వీనర్ డా. సారిక సంగీకర్ డా. శ్రీనివాస్ను ఘనంగా సన్మానించారు.

## తారక రామారావు 30 వర్ధంతి

**సూర్య, గొల్లపల్లి :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినిమా జీవితంలో 50 దశాబ్దాల పాటు మకుటం లేని మహారాజుగా సినిమా పరిశ్రమను ఏలినాడు ఆంధ్ర ప్రదేశ్ లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రిని మారుస్తూ తెలుగు ప్రజలను పట్టి వారి వ్యవస్థలతో హింసలకు గురి చేయడం పేదవాడికి పట్టెడు అన్నం మెతుకులు కూడా ఇవ్వని ఆనాటి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న తీవ్రమైన అన్యాయాలను చూసి చలించి నా తెలుగు ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతుందా అని ఆవేదనతో ఆక్రోషముతో ఆక్రందనతో స్పందించిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరగంటి భార్గవ రామ్, తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గర్వందుల రవి గౌడ్, తెలుగుదేశం పార్టీ గొల్లపల్లి మండల శాఖ అధ్యక్షులు రాగల శంకర్, రజక కందుకూరి తిరుపతి సాన స్వామి, కొప్పుల స్వామి, నందు, తదితర అభిమానులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ జాతర గోడ పత్రికల ఆవిష్కరణ

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నంలో ఈనెల 28 నుంచి నిర్వహించనున్న సమ్మక్క-సారలమ్మ జాతర గోడ పత్రికలను మానకొండూరు ఎమ్మెల్యే, డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. తిమ్మాపూర్ లోని తన క్యాంప్ కార్యాలయంలో జాతర ఉత్సవ కమిటి సభ్యులతో కలిసి గోడ పత్రికలను విడుదల చేశారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన వసతులు కల్పించాలని ఉత్సవ కమిటికి ఎమ్మెల్యే సూచించారు. భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో మారుతి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ గుర్రం స్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బసవయ్య, జాతర కమిటి సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా పై పోలీసుల దాడి

**- ఒకరు పట్టివేత...**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆదివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన శివరాత్రి మహేష్ (తండ్రి రాజయ్య) అనే వ్యక్తి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. మోలంగూర్ గ్రామ శివారులోని ఎక్స్ రోడ్ వద్ద వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్టు నిర్ధారణ కావడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన పై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు హెచ్చరించారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**సూర్య? హుజురాబాద్**



మహా నటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణశీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బస్టాండ్లో ప్రయాణికులకు పండ్లను పంపిణీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బడుగు, బలహీన వర్గాల ప్రయోజనం కోసం, తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి నందమూరి తారక రామారావు అని పలువురు వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రామగిరి అంకుస్, పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే ఫయాజ్, మాజీ అధ్యక్షులు ప్రతాప రాజు, పట్టణ ఉపాధ్యక్షులు ఆడేపు రవీందర్, శివ కోటేశ్వర రావు, అబాల శంకర్, కాముని రాజేశం, షడమాకి బిక్షపతి, గుణశేఖర్, పూదరి రమేష్, మాడిశెట్టి అశోక్, పంజాల శివ, శ్రీపాద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలోని స్థానిక పద్మశాలి సంఘంలో బీజేపీ పట్టణ అధ్యకులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీ నాయకులకు శిలాఫలకాల ప్రారంభశీ అలవాటుగా మారిందన్నారు. గుడి పనులు తలుపులు మూసి అంతర్గతంగా పనులు ఏమి నిధులు ఉన్నాయని తవ్వకాలు చేస్తున్నారని మండిపడ్డారు. రోడ్డు వెడల్పు అని ఇండ్లు కూలగొట్టి 10 నెలలు కావస్తున్న పోటీకి ఎందుకు నత్త నడక సాగుతుందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కపట నాటకం ఆడుతోందని తెలిపారు. అనంతరం చెన్నమనేని వికాస్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కపట నాటకం ప్రజలకు అర్థమైందని, దేశం ధర్మ రక్షణ ధ్యేయంగా ప్రజలు రాజన్న క్షేత్రంలో మున్సిపల్ జెండా ఎగరవేసెందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండ మల్లేశం, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సశీటి మహేష్, సశీటి అంజిబాబు, కోలా కృష్ణ స్వామి, వైభవ్ బాలరాజు, రేగుల రాజ్ కుమార్, రేగుల సంతోష్ బాబు, గడ్డమీద శీను, వివేక్ మహంకాళి శ్రీను, పట్టణ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్జిపురంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుక.

**సూర్య. ఇల్లంతకుంట**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకను గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లార్పించారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షులు బొల్లారం పరుశురాం, వార్డుసభ్యులు బొల్లారం ప్రసన్నకుమార్, బొజ్జ శ్రీనివాస్, బిజెపి గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు వోరెం భార్గవ్ రెడ్డి, వోరెం నారాయణరెడ్డి, వంగపెల్లి మోహన్ రెడ్డి పందిళ్ళ నర్సయ్య, దేశెట్టి నారాయణ, చిలువేరి బాల్ రెడ్డి, యువకులు చిలువేరు రాజేందర్ రెడ్డి, ఓరెం సాయికిరణ్ రెడ్డి, వంగపల్లి నవీన్ కుమార్, వోరెం దినేష్ రెడ్డి, సుధగోని ఆదినాథ్ సుధీర్ ఎడ్ల అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వీబీ-జీ రామ్ జీ' చట్టం కనీస వేతనాలకు పూర్తి రక్షణ

**- మారుతి కిరణ్ కుమార్ బోనేటి**

**సూర్య కరీంనగర్**




కనీస వేతనాలకు పూర్తి రక్షణ కల్పిస్తూ మెరుగైన ఫలితాలే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'వీబీ--జీ రామ్ జీ' చట్టాన్ని ప్రవేశపెట్టారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ కుమార్ బోనేటి అన్నారు. ఈ చట్టం పాత ఎంజీఎన్ఆర్జీఏను నీరుగార్చడం కాదని, గ్రామీణాభివృద్ధిని మరింత బలోపేతం చేసే దిద్దుబాటు చర్య మాత్రమేనని స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ రైకుర్తిలో జరిగిన జిల్లా కార్యాలయ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కొత్త చట్టం ద్వారా 100 రోజులకు బదులు 125 రోజుల ఉపాధి హామీ లభిస్తుందని, నిరుద్యోగ భత్య నిబంధనలు మరింత బలపడ్డాయని తెలిపారు. గ్రామపంచాయతీలకే ప్రణాళికలు రూపొందించే అధికారం ఉంటుందని, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలకు మేలు చేసే ఈ చట్టంపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శిస్తూ, ప్రజలు వాస్తవాలను గ్రహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొలనూర్ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్లను సన్మానించిన జీహెచ్ఎంసీ పిఆర్ఓ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామ నూతన సర్పంచ్ జలగం అరవింద్ రావు , ఉప సర్పంచ్ బిట్ల బాబులను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం ఆదివారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారానికి పంచాయతీ పాలకవర్గం చూపిస్తున్న స్పందన, పాలనలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్న తీరును ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఇరువురిని ఆయన అభినందించారు. గ్రామ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్ల పాత్ర ఎంతో కీలకమని రానున్న రోజుల్లో ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తూ కొలనూర్ గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**- జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ**

**సూర్య, వీణవంక**



క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందిస్తుందని జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో పెండ్లి క్రికెట్ మ్యాచ్ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ ఎస్ఐ తిరుపతి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం పాలక వర్గంతో పాటు గ్రామంలో ఉన్న యువత సహాయ, సహకారాలు అందించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని, క్రీడల పై మక్కువ చూపాలని యువతకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజన - రాజేంద్ర ప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్, పాలకవర్గం, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాఘ అమవాస్య జాతర

**- రామనామస్మరణతో మార్మోగిన రాములోరి ఆలయాలు -వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**

**- స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రముఖులు**

**సూర్య కోనరావుపేట**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామ స్వామి ఆలయ ఆవరణలో మాఘ అమవాస్య జాతరను పురస్కరించుకోని రాములగుట్ట భక్త జనసంద్రమైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ జిల్లాలు, మండలాల నుండి సుమారు 70వేలకు పైగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లను ఏర్పాటు చేయడంతో క్యూలైన్‌లో వెళ్లి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ఎడ్లబండ్లు, వాహనాలలో కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు చెట్ల క్రింద సహపంక్తి భోజనాలు నిర్వహించి రోజంతా ఉత్సహంగా గడిపారు. వచ్చిన భక్తజనవాహినికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులను ఆలయ అధికారులు కల్పించడంతో జాతర విజయవంతంగా ముగిసింది.



**- పోలీసుల పటిష్ట బందోబస్తు..**

వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తడంతో వేములవాడ ఏఏస్పీ రుత్విక్ సాయి నేతృత్వంలో పట్టిష్ట బందోబస్తును నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పర్యవేక్షించారు. యువకులు అధిక సంఖ్యలో రావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకొకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే అధిక సంఖ్యలో వాహనాలు రావడంతో జనవాహిని స్తంభించిపోకుండా విధులు నిర్వహించారు. చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు, కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డితో పాటు, రుద్రంగి, చందుర్తి ఎస్ఐలు, ఎఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్స్, 57మంది పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు బలగాలతో బందోబస్తు నిర్వహించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూశారు.

**- నిలిచిన వాహనలు, భక్తుల అవస్థలు**

మామిడిపల్లి రామలయానికి ఎన్నడు లేని విధంగా భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో రోడ్లన్ని స్థంబించి పోయాయి. దీంతో వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోవడంతో సుమారు నాలుగు, ఐదు గంటల పాటు భక్తులు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయారు. ఎటు వెళ్లలేక నానా అవస్థలు పడడంతో పాటు భక్తులు తీవ్ర అసహనానికి గురయ్యారు. అధికారులు ఏమి చేస్తున్నారంటూ పలువురు మండిపడ్డారు.

**- స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు..**

ప్రధాన ఆలయంలో వేకువజామునే స్వామివారికి పట్టు వస్త్రాలతో అర్చకులు అలంకరించారు. ఆలయానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాగా ఆలయ అధికారులు అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్, రంగనాయకుల శ్రీనివాస్ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలో పూజలు చేయగా స్వామివారి ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. వేములవాడ బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ చెన్నమనేని వికాస్ రావు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,మార్కెట్ చైర్మన్ ల కచ్చకాయల ఎల్లయ్య, మండలాధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, మల్యాల దేవయ్య,మిర్యాల్ కార్ బాలాజీ, తహాసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో స్నిగ్ధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి కండువా కప్పి ప్రసాదం అందజేశారు. ఇక్కడ ఆలయ ఈవో రమాదేవి, సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు, మండల వైద్యాధికారి వేణుమాధవ్, సెస్ ఏఈ దివ్య, ఏఈవో శ్రావణ్, సూపరిండింట్ వేంకటప్రసాద్, ఈఈ రాజయ్య, డీఈ మహిపాల్‌రెడ్డి, ఏఈ రామకిషన్‌రావు, ఇంచార్జీ శంకర్, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ జడ్పీటిసి బండ నర్సయ్య యాదవ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- నాగారం, ధర్మారం గ్రామాలలో....**

మండలంలోని నాగారం కోదండరామస్వామి ఆలయం, ధర్మారంలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయ ఆవరణలో మాఘ అమవాస్య జాతర ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ మాజీ జట్పీటీసీ శ్రీకుమార్, సర్పంచ్ అప్పాల నాగభూషణం, మిర్యాలకర్ బాలాజీ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న,పొట్లపల్లి సత్యనారాయణ రావు,ఉప సర్పంచ్ శ్రీనివాస్,ప్రముఖ న్యాయవాది కీసరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాముడి స్ఫూర్తితో ప్రజాపాలన...**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



రాష్ట్రంలో శ్రీరాముడి ఆశీస్సులతో, స్ఫూర్తితో ప్రజారాజ్యపాలన సాగిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మామిడిపల్లిలో స్వామివారిని దర్శించుకున్న తర్వాత మాట్లాడారు. రాష్ట్రంలో సంపద పెంచి సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందజేస్తున్నమన్నారు. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా బలాన్ని ప్రసాదించాలని శ్రీరామచంద్రస్వామిని వేడుకోన్నట్లు తెలిపారు.



## ముచర్ల విశ్వకర్మ ఐక్య సంగం ఏకగ్రీవ ఎన్నిక

**- అధ్యక్షులుగా నారోజు నరేష్ చారి**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామ విశ్వకర్మ ఐక్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారోజు నరేష్ చారి, ఉపాధ్యక్షులుగా కోడిమోజు దశరథం,ప్రధాన కార్యదర్శిగా కోడిమోజు బ్రహ్మచారి,కోశాధికారిగా దురుసోజు సంతోష్ చారి, సలహాదారు లుగా దురుసోజు నర్సింహ్మ చారి, కోడిమోజు లక్ష్మణాచారి, రాజేశం,రాజాం,వెంకటస్వామి,బాలకృష్ణ,నవీన్ చారి. రాజమౌళి.శ్రీనివాస్ చారి.రవీందర్ చారి లను నియమిస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు.విశ్వ కర్మ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.నూతన అధ్యక్షులు నరేష్ చారి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కి నూతనంగా నిర్మిస్తున్న బ్రహ్మంగారి ఆలయానికి అన్నివేళలా కృషి చేస్తానని సంఘం సభ్యులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పనిచేస్తానని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న ప్రజాప్రభుత్వం.

**- మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్.**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు పత్రాలు అందచేసిన మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి పథకాల రూపంలో అమలు చేస్తున్నారని చిగురుమామిడి మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గృహలక్ష్మి పథకం కింద లక్షల కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద ఆదివారం గీకురు రవీందర్ కాంగ్రెస్ నాయకులు మరియు విద్యుత్ ఉద్యోగులతో కలిసి డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గృహ జ్యోతి గ్రీటింగ్స్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హులై ఉండి నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించిన పేద, మధ్య తరగతి ప్రజలకు జీరో బిల్లు కింద ఉచితంగానే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లుగా ఈ సందర్భంగా గీకురు రవీందర్ తెలిపారు. ఇదే తరహాలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,కక్కెర్ల సంపత్ గౌడ్ ,ట్రాన్స్ కో లైన్ ఇన్స్పెక్టర్ దాసరి రాములు, లైన్మెన్ ఆడెపు లక్ష్మినారాయణ, అసిస్టెంట్ లైన్ మెన్ మేడిపల్లి సామ్రాజ్యం, జూనియర్ లైన్ మెన్ రాకేష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఈనెల 20న విద్యుత్ వినియోగదారుల సదస్సు

**సూర్య, శంకరపట్నం**

హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని సైదాపూర్ సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో ఈనెల 20న విద్యుత్ వినియోగదారుల సదస్సు (లోకల్ కోర్టు) నిర్వహించనున్నట్లు టిజిఎన్పీడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి వేణు గోపాల చారి తెలిపారు. ఈ సదస్సులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, లోపభూయిష్ట మీటర్ల మార్పు, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, బిల్లింగ్ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను వ్రాతపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సైదాపూర్, శంకరపట్నం, హుజురాబాద్ మండలాల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సైదాపూర్ ఏఈ శ్రీనివాస్ కోరారు.

## గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంట.

**- సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తున్న సర్పంచ్ కొంకట మౌనిక.**

**సూర్య చిగురుమామిడి 01.**

చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సర్పంచ్ కొంకట మౌనిక,వార్డ్ సభ్యులతో కలిసి గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు.వార్డ్ సభ్యులు బడుకోలు దేవేందర్ రెడ్డి,కంది శంకర్,ఆదినారాయణలు 1వ వార్డ్,12వ వార్డ్ లల్లో తిరుగుతు ప్రజల సమస్యలు ప్రత్యేక్షంగా చూసి తెలుసుకొని,గ్రామంలో ఏమన్న సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని వాటిని త్వరలో పరిష్కరిస్తామని వారికీ హామి ఇచ్చారు.గ్రామంలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఉపకేంద్రం స్థలాన్ని పరిశీలించారు.ఆరోగ్య ఉపకేంద్ర భవనం పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఆసుపత్రి భవనం పూర్తి అయ్యేలా దృష్టి పెడతామని పాలకవర్గ సభ్యులు ప్రజలకు తెలిపారు.గ్రామంలోని వాటర్ ట్యాంక్ ను,చెరువు దగ్గర ఉన్న మంచినీటి బావిని పరిశీలించారు.ప్రజలకు త్రాగునీరు అందించడంలో నిర్లక్ష్యం చేయకుండా చూడాలని చెప్పారు.



## టౌన్ క్లబ్ అధ్యక్షులుగా చొప్పదండి ప్రకాష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల టౌన్ క్లబ్ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా సాగాయి.అధ్యక్షులుగా చొప్పదండి ప్రకాష్ ఘన విజయం సాధించారు.సిరిసిల్ల టౌన్ క్లబ్ ఎన్నికలు ఉత్కట భరితంగా సాగాయి.178 ఓట్లు పోలుకాలుగా అధ్యక్ష స్థానానికి పోటీ పడ్డ గుడ్ల శ్రీనివాస్ కు 77 ఓట్లు పోలయ్యాయి.చొప్పదండి ప్రకాష్ కు 100 ఓట్లు పోలయ్యాయి.23 ఓట్ల మెజార్టీతో చొప్పదండి ప్రకాష్ విజయం సాధించారు.ఉపాధ్యక్షులుగా కోడం శ్రీనివాస్ సహాయ కార్యదర్శిగా ఇరుకుల భాస్కర్, కోశాధికారిగా వైద్య శివప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా చేపూరి శ్రీనివాస్ ఘనవిజయం సాధించారు.వీరికి ఎన్నికల అధికారి వహీద్ నియామక పత్రాలను అందించారు.చొప్పదండి ప్రకాష్ ప్యానెల్ పూర్తిస్థాయిలో ఘనవిజయం సాధించింది.

## విశ్వాసానికి మొక్కు....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణానికి చెందిన శ్రీమాతా డెవలపర్స్ చైర్మన్ కాసర్ల రాజు తమ కుటుంబంలో ఒకరిగా భావించే పెంపుడు కుక్క (భైరవ) తీవ్ర అనారోగ్యానికి గురికాగా త్వరగా కోలుకుంటే సమ్మక్క సారక్క అమ్మవార్లకు భైరవ ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటానని మొక్కుకోగా ఆరోగ్యం కుదుటపడగా ఆదివారం భైరవ ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న ఘటన ఆదివారం పెద్దపెల్లి పట్టణంలో చోటుచేసుకుంది. మొక్కు నెరవేరింది కాబట్టే వనదేవతలకు భైరవ నిలువెత్తు బంగారం సమర్పించాలని ఈ సందర్భంగా రాజు తెలిపారు.

# రామగుండం మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుందాం

**- హ్యాట్రిక్ విజయాన్ని సాధించి కేటీఆర్‌కు గిఫ్ట్ ఇద్దాం**

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే 'కోరుకంటి'**

**సూర్య-గోదావరిఖని:**
త్వరలో జరగబోయే రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో గులాబి పార్టీ మరో మారు మేయర్ పిఠాన్ని కైవసం చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా పని చేద్దామని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని మార్కండేయ కాలనీ లో గల శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో రామగుండం బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చందర్ పాల్గొని మాట్లాడుతూ అతి త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పెద్దపెల్లి జిల్లాలోని కాకుండా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ కార్పొరేటర్‌ల గెలుపులో ప్రతి కార్యకర్త ప్రధాన భూమిక పోషించాలని సూచించారు. మన లక్ష్యం ఒక్కటే రామగుండం మేయర్ పీఠాన్ని మరో మారు కైవసం చేసుకుని హ్యాట్రిక్ విజయాన్ని కేటీఆర్ కు గిఫ్ట్ గా ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని చందర్ కోరారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో తలపెట్టిన పనులకు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొడుతూ ప్రచారాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్‌లలో పోటీ చేసే కార్పోరేటర్ అభ్యర్థుల ఎంపిక కు సంబంధించిన సర్వే ను పార్టీ సమన్వయ కమిటీలు నిర్వహిస్తాయని, వారి నివేదిక అధారంగా టికెట్లు నిర్ణయించండం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిటి. స్వామి, కౌశిక హరి, టిబిజికేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, నడిపెల్లి అభిషేక్ రావు, అముల నారాయణ, పర్లపల్లి రవి, నారాయణ దాసు మారుతి, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, పెంట రాజేష్, బోడ్డుపల్లి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ, జనగామ కవిత సరోజిని, గాధం విజయ, మేతుకు దేవరాజ్, వడ్డెపల్లి శంకర్, బోడ్డు రవీందర్, తోట వేణు, కాల్వ శ్రీనివాస్, ముద్దసాని సంధ్యా రెడ్డి తదితరులతో పాటు అధిక సంఖ్యలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీనివాస్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు మానుకోండి

**- సంతోష్, శ్రీధర్ చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదు**

**సూర్య-గోదావరిఖని**
ఇక్కడి రామగుండం ఏరియా లారీ లైన్ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుంధూరి శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు లారీ యజమానులు చేస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం కూడా నిజం లేదని వారు తమ సంఘానికి కట్టాల్సిన డబ్బులు ఎగ్గొట్టేందుకు ఒక డ్రామా ను మొదలుపెట్టారని పలువురు లారీ యజమానులు ఆరోపించారు. ఆదివారం పట్టణ శివారులోని లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కడారి సంతోష్ రావు, కంది శ్రీధర్ కు వ్యతిరేకంగా పలువురు లారీ యజమానులు సంఘం కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తమ అసోసియేషన్ అధ్యక్షుడు కుంధూరి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులపై సంతోష్ రావు, శ్రీధర్ తప్పుడు ప్రచారం చేస్తూ అధికారు లను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఆ ఇద్దరు వ్యక్తులు తమ సంఘానికి చేసిన అన్యా యం ఏంటో త్వరలోనే స్పష్టమైన ఆధారాలతో ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు. శ్రీని వాస్ రెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత కొత్తగా ఏర్పడిన కమిటీ తమ అసోసియేషన్ కు గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ నియమించుకోవడం జరిగిందని ఆయన సహకారంతో బొగ్గు, యూరియా, జిప్సం లోడింగ్‌లు గణనీయంగా పెరిగాయని, వడ్ల టెండర్లు కూడా తమ సంఘానికే దక్కాయని వివరించారు. సంతోష్ రావు, శ్రీధర్ అసలు విషయాన్ని స్పష్టంగా చెప్పకుండా, మోసపూరితంగా 250 మంది లారీ యజమానుల తో దొంగ సంతకాలు సేకరించి అధికారులను తప్పుదోవ పట్టించారని చెప్పారు. ఆ ఇద్దరు చేసిన అవినీతి అక్రమాలను త్వరలోనే బయటపెడతామని, అనవసరంగా శ్రీనివాస్ రెడ్డి పై, కమిటీ పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని మరో మారు పలువురు లారీ యజమానులు స్పష్టం చేశారు.



## ఖమ్మంలో భారీ బహిరంగ సభకు తరలివెళ్లిన ఏఐటీయుసి నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




భారతదేశం గడ్డపై సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఐదు లక్షల మందితో ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి రామగిరి మండలం నుంచి ఏఐటియుసి నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వై వి రావు, గౌతమ్ గోవర్ధన్, జూపాక రామచందర్, క్రాంతి, డీటీ రావు, గంగాధర్, మల్లేష్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బెజ్జంకి శ్రీ ఆద్రితి జన్మదిన వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**



న్యాయవాది హిందూ వాహిని జిల్లా సంయోజక్ బెజ్జంకి శ్రీకాంత్. న్యాయవాది స్పందన దంపతుల కుమార్తె బెజ్జంకి శ్రీ ఆద్రితి జన్మదినాన్ని పురస్కరించుకొని గిద్ద పెరుమాల్ల గోశాలలో గడ్డి వితరణ చేశారు. వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. 100 మంది చిన్న పిల్లలకి బిర్యానీ పంపిణీ చేశారు. ఈ విషయంలో బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ మా తల్లి ఉషా ఆశీర్వాదంతో ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సేవ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దీవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం అని హిందూ సాంప్రదా యంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు అన్నారు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అని తెలిపారు. అనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేశారు. సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, ట్రస్టీ గట్టు రాజేందర్, చైర్మన్ ముత్యాల రామ లింగారెడ్డి,వోడ్నాల శ్రీనివాస్,వడ్ల గట్ట శంకర్, భారతాల రాజ సాగర్–గీత,పెద్ది శ్రీనివాస్,ఎలిమిల్ల సత్యనారాయణ,చెన్నూరి శ్రీధర్ నాగేశ్వర్–,ప్రవీణ్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్ పాల్గొన్నారు.

**- ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం**

శ్రీ సూర్య ధన్వంతరి సహిత ధనలక్ష్మి దేవాలయములో జగిత్యాల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి దేవాలయము కమిటి తరుపున సన్మానం చేయడం జరిగినది. యిట్టి సన్మాన కార్యక్రమములో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బద్దెనపెల్లి మల్లేషం,శనిగరపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, కోశాధికారి బోయిన పెల్లి శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శి బద్దం నారాయణ రెడ్డి, గాజుల మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతికుమార్,సామ మహేష్, వాసం రఘు, కటారి సంతోష్ దిండిగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ

**సూర్య జగిత్యాల**



ప్రెస్ క్లబ్ జగిత్యాల నూతన కార్యవర్గ సభ్యులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ప్రెస్ క్లబ్ జగిత్యాల నూతన అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా అని సమాజంలో ఉన్న ప్రజా సమస్యలను పత్రికల ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దావ సురేష్, అయిల్నేని సాగర్ రావు, వొళ్ళాల గంగాధర్, శీలం ప్రవీణ్,దయ్యాల మల్లారెడ్డి, పడిగేల గంగారెడ్డి, కుడిక్యాల సర్వేశ్వర్, గంగిపెల్లి శేఖర్, గంగిపెల్లి వేణుమాధవ్, కృష్ణరావు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు గృహ జ్యోతి పత్రాలు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో అర్హులైన లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పంపిన గృహ జ్యోతి పత్రాలను విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ఇంటింటా పంపిణీ చేస్తున్నారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా, గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మీరు వాడిన విద్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తోంది. ఇప్పుడు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు, ఆరోగ్యం, కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. మీ కుటుంబంతో పాటు రాష్ట్రంలోని 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నాయి. ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూ.3,593 కోట్లు ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లించింది. ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. ఈ సంక్రాంతి పండుగను మీరు మీ కుటుంబ సభ్యులు మరింత ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరుతూ..

## ఆర్ బి ఐ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత భద్రత పథకాలపై అవగాహన

**సూర్య గంగాధర**



మండల పరిధిలోని అచంపల్లి గ్రామంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక అక్షరాస్యత సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం ఎస్బి వై ,పి ఎం జె జె బి వై, ఎస్ ఎస్ వై, ఏపీ వై, పి పి ఎఫ్, ఎన్ పి ఎస్ పథకాలు మరియు పొదుపులు, లోన్ లు, అన్‌క్లైమ్ డిపాజిట్లు , సైబర్ నేరాలు, 1930 సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కల్పించారు. 18 నుంచి 70 సంవత్సరాల వయసులోపు బ్యాంక్ ఖాతాదారులు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అనంతరం 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇనస్పెక్టర్ వంశీ కృష్ణ, గ్రామ సర్పంచ్ ఆరే తేజశ్రీ రాజశేఖర్, ఉప సర్పంచ్ జక్కులు అనుష శ్రీనివాస్, వార్డ్ సభ్యులు, ఆరె సాయికుమార్, బురుగు ఎల్లవ్వ ఆనందం, రుద్ర విజయకుమార్,గాలిపెల్లి నిర్మల మల్లేశం, కోలపురం రాకేష్, కోలపురం లక్ష్మణ్, ఆకుల మంజుల వెంకటయ్య, రామడుగు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు జెట్టిపల్లి అనిల్ కుమార్, ఒ రేణుక, ఈ ప్రవీణ్ కుమార్, సిఏ, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు హత్యా రాజకీయాలు కోరుకోవడం లేదు

**- జెండా పట్టకుండానే పదవులు పొందిన మీకు నన్ను విమర్శించే నైతిక హక్కు లేదు**

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడిన విధంగా హత్యా రాజకీయాలు కోరుకోవడం లేదని, జెండా మోయకుండానే టిడిపి లో చేరి ఎమ్మెల్యే టికెట్ తీసుకొని పదవులు అనుభవించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి తనను విమర్శించే నైతిక హక్కు లేదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో తనపై మాజీమంత్రి జీవన్ రెడ్డి చేస్తున్న తీవ్ర విమర్శలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఘాటైన వ్యాఖ్యలతో కౌంటర్ ఇచ్చారు. భారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక అంశంపై మాట్లాడారు. తాను సుప్రీం కోర్టు, స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని,అయితే పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు మాట్లాడే నైతిక హక్కులేదని



ఘాటుగా వ్యాఖ్యానించారు.తాను అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ జీవన్‌రెడ్డి ఇంటిపార్టీ కాదన్నారు. నరికే స్తామని ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని, అయితే జగిత్యాల ప్రజలు హత్యరాజకీయాలను కోరుకో వటంలేదని అభివృద్ధిని మాత్రమే కోరుకుంటు న్నారని, ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నా రని అన్నారు ఎమ్మెల్యే. బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తన గత చరిత్ర మరిచి తనపై పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట కాంగ్రెస్ పార్టీలో కొద్ది రోజులు తిరిగిన విద్యాసాగర్ రావు 1997లో టిడిపిలో జెండా మోయకుండానే టికెట్ సంపాదించి పదవులు పొందిన విషయం మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో ఏ స్థాయిలో అభివృద్ధి సాధించారో చూపించాలన్నారు. తమ తమ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పని చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తాను జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించేలా ముఖ్యమంత్రి, ప్రభుత్వంతో కలిసి ముందుకు వెళ్తానని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు కూసరి అనిల్, తోట మల్లికార్జున్, బద్దం జగన్మోహన్ రెడ్డి, గట్టు సతీష్, తిరుమలయ్య, శ్రీలత, మైనారిటీ అధ్యక్షులు ముజాహిద్, బిక్షపతి, ధూమాల రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



కృషి యూత్ అసోసియేషన్ రేకుర్తి ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వం చేపడుతున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు భద్రత జాగ్రత్తలు, సూచనలు, వాహనదారులకు అవగాహన చేసినారు. రేకుర్తి లోని అంబేద్కర్ చౌరస్తాలో, శాతవాహన యూనివర్సిటీ కూడలిలో ఇతర ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల జరగకుండా వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని ఫ్లెక్సీ బ్యానర్, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేసినారు.రోడ్డు ప్రమాదాల నివారణ భద్రత సూచనల కరపత్రాలను వాహనదారులకు అందజేసి వివరించినారు, కృషి యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు చాలా ఎక్కువగా జరగడం వల్ల చాలా మంది మరణిస్తున్నారని, గాయపడుతున్నారని అన్నారు.వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని హెల్మెట్ ,సీటు బెల్టుతప్పక ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దన్నారు నిదానంగా వెళ్లాలని అన్నారు రోడ్డు ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బండారి చంద్రయ్య, దుర్గం లింగమూర్తి, దుర్గం శ్రీనివాస్, దుర్గం శేఖర్,బోర్లకుంట రేవంత్, జాడి అశోక్,బండారి సాయి కృష్ణ, కొండు కిరణ్ కుమార్,దుర్గం సాయికుమార్ బండారి రమేష్,దుర్గం అభిరాం,గోలే శశికాంత్,బండారి గణేష్ బాబు, దుర్గం సాయి నేత,గొర్రెపాటి దిలీప్, ట్రాఫిక్ కానిస్టేబుల్ అవగాహన చేసినారు.

## జాతీయ సెమినార్లో కీలకోపన్యాసం చేసిన ఎస్ఆర్ఆర్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్

**సూర్య,కొత్తపల్లి**

మహారాష్ట్రలోని బీడ్ జిల్లా అంబ జోగాయి తాలూకా కేంద్రంలో ఉన్న యోగేశ్వర మహా విద్యాలయ కళాశాల వారు జీవశాస్త్రాలలో వచ్చే నూతన ధోరణులు గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం ఉన్న అవకాశాలు మరియు సవాళ్లు అనే శీర్షిక పైన ఒకరోజు జాతీయ స్థాయి సెమినారు శనివారం రోజున నిర్వహించారు. ఈ ఒకరోజు జాతీయ సెమినార్ కార్యక్రమానికి హాజరై డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ కీలకోపన్యాసం చేసారు. డాక్టరు శ్రీనివాస్ గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం సమీకృత జీవశాస్త్ర విధానాలు వ్యవసాయంలో అవలంబించే నూతన పద్ధతులు అవకాశాలు మరియు సవాళ్లు అనే అంశంపై




సుదీర్ఘంగా కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వ్యవసాయ విధానంలో జీవశాస్త్ర నూతన పద్ధతులు అవలంబించి పర్యా వరణ సహిత కాలుష్య రహిత నూతన సమీకృత వ్యవసాయ విధానాలు అవలంబించే విధానాలు జీవ ఎరువుల ప్రాముఖ్యత జీవ ఎరువుల తయారీ మరియు వ్యాధి రహిత మొక్కల ప్రాముఖ్యత గ్రామీణ ప్రాంత వ్యవసాయ విధానాలు సుస్థిరమైన పర్యావరణ అభివృద్ధి కోసం చేపట్టాల్సినటువంటి చర్యలు రానున్న కాలంలో అవలంబించాల్సిన సమీకృత గ్రామీణ వ్యవసాయ విధానాలు మొదలైన అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. పిమ్మట సెమినార్ నిర్వాహకు లైన యోగేశ్వరి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు, కార్యనిర్వాహక సభ్యులు యోగేశ్వరి విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.వి. కనేట్కర్, సెమినార్ కన్వీనర్ డాక్టర్ సారిక, సంగీకర్‌లు, డాక్టర్ శ్రీనివాస్‌ని ఘనంగా సన్మానించారు.

## 20న తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లో ఇందిరా పార్కు వద్ద జరిగే తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం తెలంగాణ స్తూపం వద్ద ఆదివారం పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం, తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షకు పెద్దపల్లి జిల్లా నిరుద్యోగ ఉద్యమ కళాకారులు ఆధ్వర్యంలో గోదావరిఖని రామగిరి,కమాన్ పూర్ మండలాల కళాకారులు పోస్టర్ను ఆవిష్కరించారు ఈ యొక్క దీక్షకు అన్ని జిల్లాల నుండి అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొని మన నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని,ఈ యొక్క ప్రభుత్వాన్ని కోరుకుంటూ ఈ యొక్క పోరు దీక్షను విజయవంతం చేయాలని నిర్ణయించారు. పెద్దపల్లి జిల్లా కళాకారులు గాజుల రమేష్, వడ్లకొండ రవివర్మ,పులిపాక దేవా, పులిపాక బానయ్య,చిలుక సమ్మయ్య, దుబాసి శ్రీనివాస్, గోస్కుల రమేష్, తూండ్ల రాజయ్య, బుర్లగడ్డ రవి, పిట్టల రమేష్, బందెల సంపత్, పాల శంకరు, ఎండి రజాక్, సింగరవేణి సదానందం, రమణ చారి, ఐతోస్ రాజు, అనిల్, మహేష్, బియ్యాన్ని తిరుపతి, శ్రావణి, సౌమ్య, చిలుక రమ, పుష్పలత, అంజలి, స్వరూప, అలేఖ్య, రాణి, లావణ్య, కళ్యాణి కళాకారులందరూ పాల్గొన్నారు.




## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గంపర్పాటు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు సర్వసభ్య సమావేశము నిర్వహించుకొని,నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా చందనగిరి రమేష్, ఉపాధ్యక్షులు గాలి పెల్లిస్వామి,ప్రధాన కార్యదర్శిగా కనపర్తి శ్రీనివాస్, కోశాధికారిగా కొడిమ్యాల లింగమూర్తి,సలహాదారులుగా చందనగిరి మనోహర్, కొడిమ్యాల శంకర్,శ్రీపాదలక్ష్మీనారాయణ, గొల్లపల్లి నవీన్, కొడిమ్యాల గంగాధర్,ఎదురుగట్ల రవీందర్ లను ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చందనగిరి రమేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని,సంఘసభ్యుల కులవృత్తి సమస్యలను పరిష్కరిస్తానని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే కులపరమైన పథకాలను సభ్యులు లబ్ధి పొందేలా చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు

**- కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ప్రకటించాలి**

**- మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్**

**సూర్య కోరుట్ల రూరల్**



మాజు ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారకరామారావు జన్మదిన సందర్భంగా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు రక్తదాన శిబిరాలు పండ్ల పంపిణీ వస్త్రాల పంపిణీ ఎన్టీ రామారావు పేరట పేదలకు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మౌనిక ప్రవీణ్ మిత్రుత్వంలో నియోజకవర్గంలోని ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీ రామారావు చేసిన మేలు ప్రజలు నిన్నటికి మరువలేనివని రెండు రూపాయల కిలో బియ్యం మొదటగా అమలు చేసింది ఎన్టీ రామారావుని పేదలపాలిటీ పెన్నిధి ఎన్టీ రామారావు అని ఆయన అన్నారు అలాంటి వ్యక్తికి భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారతరత్న బిరుదు ప్రకటించాలని కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఎన్టీఆర్ జిల్లా అభిమాన సంఘ అధ్యక్షులు మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పోడేటి రమేష్ గౌడ్, రహీం, ఎండి రఫీ యుద్దీన్,కొక్కుల మహదేవ్, ఎనుగందుల శ్రీనివాస్, పాతర్ల విజయ్ కుమార్, బాదం మోహన్, ఎల్ అంజయ్య, రమేష్,అలాగే తెలుగు మహిళా నాయకురాలు మరియు మైనార్టీ నాయకురాలు రజియా బేగం, మిశ్రా కౌసర్, సాజిదా పర్వీన్, రాణి, కమల, రుచిత, తెలుగు యువత నాయకులు నదీమ్, సుల్తాన్, సిద్ధార్థ, భాను తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో ఆధ్యాత్మిక సందడి

**- పలు ఆలయాలను దర్శించుకున్న బిజెపి నియోజకవర్గ ఇంఛార్జి వికాస్ రావు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలో మాఘమాసం సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడింది. మామిడిపల్లి, ధర్మారం, నాగారం గ్రామాల్లో వెలసిన శ్రీ సీతారామస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి,శ్రీ కోదండ రామస్వామి ఆలయాలను భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, డాక్టర్ దీప దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాలకు చేరుకున్న వీరికి అర్చకులు, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివార్లకు మొక్కులు చెల్లించుకొని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ,సర్పంచులు లక్ష్మారెడ్డి, నాగభూషణం,మాజీ జడ్పీటిసి శ్రీకుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కిట్టస్వామి, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్,మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ,జిల్లా కౌన్సిల్ సభ్యులు గొట్టే రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, పురుషోత్తం రావు, తీగల రవీందర్ గౌడ్,సుదర్శన్ రెడ్డి, బేంద్రం శ్రీనివాస్ రెడ్డి, వెలిశాల రవీందర్,అసరి దేవరాజు,ఆకుల నాగరాజు, మోతుకు మోహన్, వేల్పుల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.